INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక

జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

సోమవారం 05.08.2024
INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
సంపుటి - 32 సంచిక -170 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

## ఐఐటీ విద్యార్థికి అండగా మంత్రి నారా లోకేశ్



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : లక్నో ఐఐటీలో చదవాలన్న ఓ పేద విద్యార్థి కలను ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. లక్నో ఐఐటీలో కోర్సు ఫీజు రూ. 4లక్షలు ఉందని, అంత ఖర్చు భరించే స్థితిలో తల్లిదండ్రులు లేరని ఎక్స్(ట్విటర్) వేదికగా లోకేశ్‌కు విద్యార్థి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి ఫీజు విషయం తాను చూసుకుంటానని చదువుపై దృష్టి పెట్టాలంటూ రీట్వీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి గ్రామానికి చెందిన బసవయ్య అనే విద్యార్థికి ఇటీవల లక్నో ఐఐటీలో సీటు వచ్చింది. అయితే కోర్సు ఫీజ్ రూ. 4లక్షలు ఉండడం, అంత ఖర్చు భరించే స్థితిలో కుటుంబం లేకపోవడంతో బసవయ్యకు ఏం చేయాలో అర్థం కాలేదు. తల్లిదండ్రులు కూడా కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ డబ్బుతోనే ఇప్పటివరకూ అతణ్ని చదివించారు. దీంతో చదువు మానేసే పరిస్థితి ఏర్పడింది. తన సమస్య గురించి విద్యార్థి బసవయ్య ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్‌కు ట్వీట్ చేశారు. తనకు లక్నో ఐఐటీలో సీటు వచ్చిందని ఫీజు నిమిత్తం రూ. 4లక్షలు చెల్లించాలని వివరించారు. అయితే డబ్బులు చెల్లించే ఆర్థిక స్తోమత తమకు లేదని తెలిపారు. చదువుకోవాలనే కోరిక బాగా ఉందని, తన పరిస్థితి చూసి సాయం చేయాలని కోరారు.

## సెమీస్‌కు భారత్ హాకీ జట్టు

● బ్రిటన్‌పై షూటౌట్ లో భారత్ 4-2 తేడాతో విజయం..




పారిస్ ఒలింపిక్స్ : పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు సెమీ ఫైనల్ కు చేరింది. ఆదివారం బ్రిటన్‌తో జరిగిన సెమీఫైనల్‌లో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ముగిసే సమయానికి ఇరు జట్లు 1-1తో సమానంగా నిలిచాయి. దీంతో షూటౌట్ నిర్వహించారు. ఈ షూటౌట్ లో భారత్ 4-2 తేడాతో గెలిచింది.

## వృద్ధుల దర్శనంపై తప్పుడు ప్రచారం.. నమ్మవద్దు



తిరుమల ( జర్నలిస్ట్ ఫైల్ ): వృద్ధుల దర్శనంపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. రోజూ వెయ్యి మంది వృద్ధులు, దివ్యాంగులకు దర్శనం కల్పిస్తున్నామని తెలిపింది. మూడు నెలల ముందే ప్రతినెలా 23న ఆన్లైన్ కోటా విడుదల చేస్తున్నామని పేర్కొంది. తిరుమలలోని తిరుమల నంబి ఆలయానికి ఆనుకుని ఉన్న సీనియర్ సిటిజన్/పీహెచ్సీ లైన్ ద్వారా రోజూ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారని వెల్లడించింది. భక్తులు సరైన సమాచారానికి టీటీడీ అధికారిక వెబ్సైట్ను మాత్రమే సంప్రదించాలని సూచించింది.

## జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదు : మంత్రి పార్థసారథి



తిరుపతి ( జర్నలిస్ట్ ఫైల్ ): ప్రజలు అంత ఘోరంగా ఓడించినప్పటికీ వైసీపీ అధినేత జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదంటూ ఆంధ్రప్రదేశ్ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శలు గుప్పించారు. ఇవాళ పార్థసారధి తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో తనకున్న కాస్త నమ్మకాన్ని కూడా జగన్ పోగొట్టుకుంటున్నారని తెలిపారు.
టిడ్కో బాధితులను వైసీపీ సర్కారు మానసికంగా హింసించిందని, తాము న్యాయం చేస్తామని పార్థసారథి చెప్పారు. వైసీపీ హయాంలో జరిగిన భూబాగోతంపై విచారణ జరిపిస్తామని, రైతుల భూములను తక్కువ ధరకుకొని ప్రభుత్వానికే ఎక్కువ ధరకు అమ్మిన ఘనులు వైసీపీ నేతలని ఆరోపించారు.
వల్లభనేని వంశీ అరెస్టుకు, సర్కారుకు ఎటువంటి సంబంధమూ లేదని తెలిపారు. తమ ప్రభుత్వం ఎక్కడా కక్షపూరితంగా వ్యవహరించడం లేదని చెప్పారు. కాగా, తాము కక్ష సాధింపు చర్యలకు దిగబోమని కూటమి సర్కారు మొదటి నుంచీ చెబుతోంది. అయితే, నారా లోకేశ్ రెడ్ బుక్‌లో రాసుకున్న విధంగానే కూటమి సర్కారు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపణలు గుప్పిస్తోంది.

# హౌసింగ్‌లో దోచేశారు

● వైసీపీ హయాంలో హౌసింగ్ శాఖలో భారీగా అక్రమాలు

● అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడి

● హౌసింగ్ అక్రమాలపై సీఎం చంద్రబాబు ఫోకస్



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ శాఖలో భారీగా అక్రమాలు జరిగినట్లు అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో ఈ రిపోర్టును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. త్వరలో హౌసింగ్ శాఖలో పెద్ద ఎత్తున మార్పులు చోటు చేసుకోబోతున్నట్లు తెలుస్తోంది. కాగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖలో అవకతవకలు జరిగాయని ఎన్నికలకు ముందు టీడీపీ నేతలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే తాము అధికారంలోకి వస్తే హౌసింగ్ శాఖలో జరిగిన అవినీతిపై విచారణ చేపడతామని అప్పట్లోనే హెచ్చరించారు. చెప్పినట్లుగానే జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది.
దీంతో హౌసింగ్ శాఖలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఈ మేరకు అధికారుల బృందాన్ని నియమించారు. దీంతో హౌసింగ్ శాఖలో భారీగా నిధులు దుర్వినియోగం అయినట్టు గుర్తించారు. ఆ లెక్కలను బయటకు తీశారు. గత ఐదేళ్లలో హౌసింగ్ శాఖకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొత్తంలో రూ. 3,183 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు వెల్లడించారు. నిర్మించిన, నిర్మించని ఇళ్లల్లో సైతం అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. నిర్మించిన ఇళ్లలో తప్పుడు లెక్కలు చూపించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. నిర్మించని ఇళ్లను లెక్కల్లో చూపినట్లు వెల్లడైంది. ఈ మేరకు రిపోర్టు తయారు చేసి సీఎం చంద్రబాబు వద్దకు పంపారు. దీంతో కఠిన చర్యలకు ఎన్డీఏ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**పీఎంఏవై నిధులను సైతం పక్క దారి పట్టించిన జగన్ సర్కార్..**

కేంద్ర స్కీంకు రూ. 1575 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల.. ఇళ్లనిర్మాణ పథకాన్ని గందరగోళంలోకి గత సర్కార్ నెట్టేసిందని అధికారులు పేర్కొంటున్నారు. నిర్మించిన ఇళ్ల లెక్కలకి గత ప్రభుత్వం తప్పుడు వివరాలు ఇచ్చినట్టు గుర్తించారు. 1, 32, 757 మేర ఇళ్లను నిర్మించకున్నా.. లెక్కల్లో చూపించి మభ్యపెట్టిందని ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను అధికారులు అందించారు.

మరిన్ని కథనాలు 2వ పేజీలో

## రైలు ప్రమాద ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : విశాఖ రైల్వే స్టేషన్‌లో ఆదివారం నిలిపి ఉంచిన కోర్బా-విశాఖ ఎక్స్‌ప్రెస్ రైల్‌లో మూడు ఏసీ బోగీల్లో మంటలు చెలరేగి బోగీలు దగ్ధమైన ఘటనపై హోంమంత్రి అనిత ఆరా తీశారు.

## ఆ సత్తా చంద్రబాబు ఒక్కడికే ఉంది

● మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత టీజీ వెంకటేశ్



( పొలిటికల్ డెస్క్, జర్నలిస్ట్ ఫైల్ ) : విభజన హామీల్లో వచ్చిందే తీసుకోవాలని.. లేని దానికోసం పాకులాడ కూడదని మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత టీజీ వెంకటేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విభజన

## రైతు మేలు కోరే ప్రభుత్వం



● పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీ పై విత్తన పంపిణి

● తక్షణ అమలుకు ఆదేశాలు

● రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

## మార్చి నెల నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) : భారత దేశ వ్యాప్తంగా వచ్చే మార్చి నెల నాటికి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు అందిస్తామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఆదివారం నాడు తాడికొండలో నూతన దేశీయ బేస్ బ్యాండ్ యూనిట్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, బీఎస్ఎన్ఎల్ అధికారులు ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ఏపీ వ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ ద్వారా నాణ్యమైన 4జీ సేవలు వినియోగదారులకు అందిస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు.
4500 టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా త్వరలోనే నాణ్యమైన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. అతితక్కువ రేట్లలో ఇంటర్నెట్ సేవలను ప్రజలకు అందించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పారు. ప్రైవేట్ కమ్యూనికేషన్ సంస్థలు ఎక్కువ రేట్లు పెంచడం మూలంగా అందరూ బీఎస్ఎన్ఎల్ సేవలకోసం ముందుకు వస్తున్నారని అన్నారు. రాజధానిలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుకున్న లక్ష్యాలు పేదలకు అందించే వరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# జగనన్న కాలనీల్లో జగమంత అవినీతి

● స్థలాల కొనుగోళ్ల, ఇళ్ల నిర్మాణంలో భారీ అవకతవకలు

● ఏ లే అవుట్ చూసినా రూ.వందల కోట్ల పక్కదారి

● పేదల ఇళ్ల పథకం పై సమగ్ర విచారణ జరగాలి

● కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనులు చేయాల్సిందే

● తెనాలి నియోజకవర్గంలో లే అవుట్లను పూర్తిస్థాయిలో పరిశీలించిన మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి ( జర్నలిస్ట్ ఫైల్ ) : 'ప్రజా ధనాన్ని కొల్లగొట్టి సొంత ఆస్తులను పెంచుకోవడానికే గత పాలకులు జగనన్న కాలనీల పథకం తీసుకొచ్చారు తప్ప పేదలకు మేలు చేయడానికి కాద'ని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. పేదల ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోళ్లనూ, గృహ నిర్మాణంలోనూ భారీ అవినీతికి పాల్పడ్డారని అన్నారు. రైతుల నుంచి ఎకరా కోటి రూపాయలకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి నాలుగైదు రెట్లు ఎక్కువకు విక్రయించి భారీగా ప్రజాధనాన్ని లూటీ చేశారని చెప్పారు. ప్రజా ధనాన్ని దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షిస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న ఆర్థిక సాయాన్ని త్వరలోనే పెంచుతామని, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.
ఆదివారం తెనాలి నియోజకవర్గంలో గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాల పట్టాలు సమస్యలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు పెదరావూరు, సిరిపురం, దావులూరు ప్రాంతాల్లో పేదల కోసం నిర్మిస్తున్న లే అవుట్లను పరిశీలించారు. లబ్ధిదారులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన సదస్సులో మనోహర్ మాట్లాడుతూ "కాగితాల్లో చూపించిన దానికి, వాస్తవ పరిస్థితికి అసలు పొంతన లేదు. వందల కోట్లు ఖర్చు అయినట్లు చూపిస్తున్నారు తప్ప కనీసం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించలేకపోయారు.

**చెరువుల్లా మారిన లే అవుట్లు**

చిన్నపాటి వర్షానికి లే అవుట్లు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగు నీరు, కరెంటు.. ఇలా ప్రతీది సమస్యే. పట్టాలు ఇచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా లబ్ధిదారులు తమకు మంజూరు చేసిన స్థలం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి. మరికొంత మంది లబ్ధిదారులను ఇళ్లు నిర్మిస్తామని డబ్బులు తీసుకొని కాంట్రాక్టర్లు మోసం చేశారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోతున్నాయి. ముఖ్యంగా గంజాయి బ్యాచ్, మందు బాబులు రెచ్చిపోతున్నారు. సొంతింటి కోసం కలలు కన్న ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా చేస్తాం. వచ్చే ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు

2 లో

# విశాఖలో హీటెక్కిన పాలిటిక్స్..

## కూటమి అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ

(పొలిటికల్ డెస్క్, జర్నలిస్ట్ ఫైల్ ) : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలతో విశాఖ ఉమ్మడి జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. ఎమ్మెల్సీ ఎన్నికకు ఇప్పటికే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చింది. వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణను పేరును వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ఖరారు చేశారు. అయితే, బొత్స సత్యనారాయణపై టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నుంచి పోటీచేసే అభ్యర్థి ఎవరనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. కూటమి నుంచి రేసులో పీలా గోవింద్, గండి బాబ్జీ, పీవీజీ కుమార్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అనకాపల్లి జిల్లా నేతలతో ఆ నియోజకవర్గం ఎంపీ సీఎం రమేష్ భేటీ అయ్యారు. నేడు మరోసారి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలు భేటీ కానున్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని పోటీపై ఆసక్తి ఉన్న అభ్యర్థుల లిస్ట్ ను పల్లా శ్రీనివాసరావు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడుకు పంపించనున్నారు.
విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానంలో వైసీపీకి 615 ఓట్లు ఉన్నాయి. మొత్తం 841 ఓట్లకు గాను వైసీపీకి 75 శాతం బలం ఉండగా, అధికార కూటమికి కేవలం 215 ఓట్లు మాత్రమే ఉన్నాయి. అయితే ఎన్నికల ముందు%ా% ఆ తర్వాత కొందరు వైసీపీ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా స్థానిక సంస్థల శాసనమండలి ఓటర్లే. ఐతే ఇలా పార్టీ మారిన ఓటర్ల సంఖ్యపై స్పష్టత లేకపోవడంతో ఎన్నిక రసవత్తరంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో తమ ఓటర్లను నిలబెట్టుకోవడం వైసీపీకి సవాల్‌గా మారింది.




బొత్స సత్యనారాయణ బరిలో ఉండటంతో వైసీపీ అధిష్టానం గెలుపుపై ధీమాతో ఉంది. కూటమి పార్టీల నేతలుసైతం విశాఖ ఉమ్మడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ కార్పొరేటర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీలను కూటమి వైపుకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, వైసీపీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ బరిలో నిలవనుండటంతో వైసీపీ ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల్లోకి వలసలు వెళ్లకుండా ఆపగలుగుతారని వైసీపీ అధిష్టానం భావిస్తుంది. ఈ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ వ్యూహాలను అధికారంలోని కూటమి ప్రభుత్వం ఏ మేరకు తిప్పికొడుతుందనే విషయం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

## వ్యవస్థలను బాగు చేస్తున్నాం : మంత్రి రవీంద్ర



మచిలీపట్నం ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆలోచనా విధానంలో ఇంకా మార్పు రాలేదంటూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు. ఇవాళ కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకునే రోజులు వచ్చాయని చెప్పారు. అందుకే ప్రజలను పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు.
గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిన విషయం, కార్లు తగలబెట్టిన ఘటన వాస్తవమని చెప్పారు. అక్కడ ఉన్న టీడీపీ నేతల్ని గాయపర్చారని అన్నారు. దాని మీద వైసీపీ నేతలు అపోహలు సృష్టించే విధంగా అక్కడ ఏమీ జరగలేదనడం సిగ్గు చేటని చెప్పారు. పాపం చేసిన వారెవ్వరూ తప్పించుకోలేరని అన్నారు.
పేర్ని నాని చెబుతున్నవన్నీ నీతి కబుర్లేనని తెలిపారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, వ్యవస్థలను మార్గంలో పెడుతున్నామని చెప్పారు. తప్పు చేసే వాళ్లకు వణుకు పుట్టేలా వ్యవస్థలను బాగు చేస్తున్నట్లు తెలిపారు.
పోలీస్ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. వైసీపీకి అంటకాగిన పోలీసులను ప్రాసిక్యూట్ చేస్తామని చెప్పారు. ఎంత పెద్ద వాడైనా చట్టం ముందు తప్పించుకోలేరని తెలిపారు. ఎక్కడకు పారిపోయినా వెతికి తీసుకొస్తామని అన్నారు. అన్ని శాఖలను ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్నట్లు తెలిపారు.

# తిరుమలలో అన్నదానం ట్రస్టుకు రూ. కోటి విరాళం



తిరుమల ( జర్నలిస్ట్ ఫైల్ ) : బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన సుమధుర గ్రూప్ సీఎండీ మధుసూధన్ టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటిని విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తిరుమలలోని గోకులం అతిథి భవనంలో టీటీడీ అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు భరత్ కుమార్, నవీన్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీఅధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 75,140 మంది భక్తులు దర్శించుకోగా, 28,256 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.76 కోట్లు వచ్చిందని తెలిపారు.

# ఆ సత్తా చంద్రబాబు ఒక్కడికే ఉంది

(మొదటి పేజీ తరువాయి)

హామీలు వచ్చే వాటిపై కామెంట్స్ చేస్తే మనకే నష్టమని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా చంద్రబాబుకే ఉందని అన్నారు.

రాయలసీమనే కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే సత్తా చంద్రబాబుకే ఉందని మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ ప్రశంసలు కురిపించారు. రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగు, తాగు నీటి ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి కానున్నాయని ఆయన తెలిపారు. పెన్నా – గోదావరి నదుల అనుసంధానానికి ముఖ్యమంత్రి భగీరథ యజ్ఞం చేస్తున్నాడని తెలిపారు. సిద్ధేశ్వరం బ్యారేజిని ఐకాన్ బ్రిడ్జిగా మార్చాలనే ప్రతిపాదనను స్వాగతిస్తున్నామని చెప్పారు.

ఫ్యాక్షన్‌ను అణిచివేయడంలో చంద్రబాబు దిట్ట అని టీజీ వెంకటేశ్ పొగిడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో అనుకూలమైన వాతావరణం ఉందని అన్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

# రైతు మేలు కోరే ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : అధిక వర్షాల కారణంగా ముంపునకు గురై పంటలు నష్టపోయిన రైతులకు 80% రాయితీపై విత్తన పంపిణి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తమది రైతు మేలు కోరుకునే ప్రభుత్వం కాబట్టే... రైతుల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జూన్ మరియు జూలై నెలలో సాధారణానికి మించి 48.6% అధిక వం-షపాతం నమోదు కావడం వలన ఇప్పటికే వరి ఊడ్పుల కోసం సిద్ధంగా వున్న సుమారు 1406 హెక్టర్ల నారుమళ్లు మరియు 33వేల హెక్టర్లలో నాట్లు పూర్తైన వరి పంట ముంపునకు గురైందని అన్నారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రుల బృందం ముంపు ప్రాంతాల్లో పర్యటించామని, మంత్రుల బృందం, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమీక్షలు నిర్వహించి ముందస్తుగానే రైతుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను తయారు చేస్తున్నామన్నారు..

ముంపునకు గురై పంటలు దెబ్బతిన్నరైతులకు సత్వర సహాయంగా, వెనువెంటనే విత్తుకొనుటకు 80% రాయితీపై వరి పంట విత్తనాలను పంపిణి చేయటకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఇందులో భాగంగా సుమారు 6356 క్వింటాళ్ల వరి విత్తనాలను సంబంధిత జిల్లాలైన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి జిల్లాలో గల ప్రతి రైతు సేవా కేంద్రాల వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా పంపిణి చేయటానికి సిద్ధం చేశామన్నారు. అధిక వర్షాల వలన నారుమళ్లు మరియు నాటిన వరి పంటలు దెబ్బ తిన్న రైతులు 80% రాయితీపై తమతమ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీ పొంది మంచి సాగు యాజమాన్య పద్ధతులు పాటించి, అధిక దిగుబడులు సాధించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# కేసుందని ఉద్యోగం నుండి తీసేయడానికి వీల్లేదు : హైకోర్టు



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : క్రిమినల్ కేసున్న ఉద్యోగిని ఉద్యోగం నుంచి తీసేయడానికి వీలు లేదని హైకోర్టు తీర్పునిచ్చింది. ఓ అంగన్వాడి కార్యకర్తను కేసు నెపంతో ఉద్యోగం నుండి తొలగించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. అధికారిక విధులు నిర్వర్తించడానికి కేసు ఏమాత్రం అడ్డంకి కాదని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నేరం నిరూపణ అయ్యేవరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నిర్దోషేనని, విచారణ జరపకుండా శిక్ష విధించడం చెల్లదని ధర్మాసనం స్పష్టం చేసింది.

# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**○మాజీ సీఎం, బీజేపీ నేత నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి**



చిత్తూరు (జర్నలిస్టు ఫైల్) : ఆంధ్రప్రదేశ్‌ను అన్నిరంగాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నారని బీజేపీ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. ఆదివారం నాడు పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి నివాసంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వచ్చారు. ఇద్దరు నేతలు కలిసి పలు విషయాలపై చర్చించారు. ఎన్డీఏ నేతలతో భేటీ అయ్యారు. కిరణ్ కుమార్ రెడ్డికి అమర్నాథ రెడ్డి తేనేటి విందు ఇచ్చారు. అనంతరం కిరణ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. "అమర్నాథ్ రెడ్డి కుటుంబానికి, మాకు ఎంతో అన్యోన్యమైన సంబంధం ఉంది.. అదే సంప్రదాయన్ని ఇప్పుడు మేము కొనసాగిస్తున్నాం" అని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, బీజేపీ, తెలుగుదేశం కూటమికి ప్రజలు అఖండ మెజార్టీ ఇచ్చారని గుర్తుచేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి సన్నాహాలు జరుగుతున్నాయని చెప్పారు.

చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని వెల్లడించారు. పోలవరం పూర్తయితే, 7,20,000 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని వివరించారు. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్ ఇదని చెప్పారు. 960 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కరెంట్ యూనిట్ 10 నుంచి 15 పైసలకే తయారు చేయొచ్చని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎన్నో సమస్యలు ఎదుర్కొందని చెప్పారు. కూటమి ప్రభుత్వం సమర్థంగా సరిచేసి, పాలనను గాడిలో పెట్టి, సుపరిపాలన అందించే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆ విషయంలో కిరణ్ కుమార్ రెడ్డి పాత్ర: ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి**

పలమనేరులోని కీలపట్ల దేవస్థానం టీటీడీ పరిధిలోకి తేవడానికి కిరణ్ కుమార్ రెడ్డి పాత్ర ఎంతో ఉందని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో కీలపట్ల వేంకటేశ్వర స్వామి ఆలయం టీటీడీ పరిధిలోకి చేర్చారని అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# వల్లభనేని వంశీ ఆచూకీపై సస్పెన్స్..

**○లుక్‌అవుట్ నోటీసులు జారీ !**



విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఎక్కడున్నారనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. హైదరాబాద్ నుంచి గన్నవరం బయల్దేరిన ఆయన్ను పోలీసులు వెంబడించి మరీ అరెస్టు చేశారని రెండు రోజుల క్రితం ప్రచారం జరిగింది. కానీ అవన్నీ వదంతులేనని ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకోలేదని మళ్లీ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన ఎక్కడకు వెళ్లారనేది కనుక్కోవడానికి లుక్‌ఔట్ నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

వల్లభనేని వంశీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ వెల్లడించారు. ఆయన ఆచూకీని కనుగొనేందుకు విశాఖపట్నం, హైదరాబాద్, బళ్లారి, బెంగళూరుకు పోలీసు బృందాలను పంపించినట్లు తెలిపారు. వంశీ దగ్గరి బంధువులు, స్నేహితులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు. లుక్‌ఔట్ నోటీసులు ఇచ్చారా? లేదా? అన్న దానిపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వలేదు. కేసు దర్యాప్తులో ఉన్నందున పూర్తి వివరాలను వెల్లడించమని చెప్పారు.

కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయం ధ్వంసం కేసులో అరెస్టు చేస్తారనే సమాచారంతో వల్లభనేని వంశీ ఇప్పటికే విదేశాలకు వెళ్లిపోయాడని ప్రచారం జరుగుతోంది. ఆయన ఆమెరికా వెళ్లిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు పలువురు టీడీపీ నాయకులపై దాడి చేశారు. అనంతరం వారి వాహనాలను తగులబెట్టారు. దాదాపు 5 గంటల పాటు విధ్వంసం సృష్టించారు. ఈ ఘటనలో వల్లభనేని వంశీ ప్రత్యక్షంగా పాల్గొనలేదు. కాకపోతే అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న వంశీ ప్రోద్బలంతోనే వైసీపీ శ్రేణులు విధ్వంసం సృష్టించాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసును సీరియస్‌గా తీసుకుంది.

టీడీపీ కార్యాలయం ఆపరేటర్ ముదునూరి సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో వల్లభనేని వంశీని 71వ నిందితుడిగా పోలీసులు చేర్చారు. ఈ క్రమంలో ఇప్పటికే 18 మందిని అరెస్టు చేసిన పోలీసులు.. తాజాగా వంశీని అదుపులోకి తీసుకున్నారు. 46.

# రేఖపల్లి గ్రామస్తులకు బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్-సిపిఎం



అల్లూరి (జర్నలిస్ట్ ఫైల్) : మండలంలోని రేఖపల్లి పంచాయతీ గల రేఖపల్లి గ్రామ ప్రజలకు స్థానిక సర్పంచ్ పూనం. సరోజినితోపాటు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, సిపిఎం జిల్లా నాయకులు పూనం వారు చేతుల మీదుగా ఆదివారం బియ్యం అందజేయడం జరిగింది. నేతలు మాట్లాడుతూ వరద బాధితులు రేఖపల్లి గ్రామాల్లో గ్రామ ప్రజలకు ఆదివారం బియ్యం అందజేయడం జరిగిందని, వారు కూడా ముంపులో ఒక భాగమేనని అన్నారు. బాధితులందరూ రేఖపల్లికి పునరవాసానికి రావడంతో ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వరద బాధితుల తోపాటు వీరికి కూడా అన్ని విధాలుగా ఆదు కుంటున్నామని అధికారులతో మాట్లాడి వీరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని బియ్యం, బరకాలు, నిత్యావసర సరుకులు, వరద సహాయం 3 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పంకు.బాబు, సూరిబాబు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీ నమ్మకద్రోహి

**○టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న**

విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) : ఎన్నికలకు ముందు రంకెలు వేసిన వైసీపీ నాయకులంతా ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదని టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. కొడాలినాని, పేర్నినాని, వల్లభనేని వంశీ, మరి కొందరు అధికారం ఉందనే అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడారని, ఇంట్లో ఉన్న మహిళలను కూడా వదలకుండా బూతులు తిట్టారని గుర్తు చేశారు.

తాజాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాక వారి చిరునామా కనిపించడం లేదని సెటైర్లు వేశారు. ముఖ్యంగా వల్లభనేని వంశీ పారిపోయారని ఆరోపించారు. వంశీ ఆనాడు చంద్రబాబు, లోకేశ్‌ను దూషించి గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేయించారని పేర్కొన్నారు. ఆయన క్షమాభిక్షకు కూడా అర్హుడు కాదని, నమ్మక ద్రోహని మండిపడ్డారు. అతనిపై ఎవ్వరూ కూడా జాలిపడొద్దని సూచించారు. టీడీపీలో ఉన్నప్పుడు కూడా ఆయన అనేక కుట్రలు చేశారని, వైఎస్ చనిపోతే వంశీ పార్టీ చేసుకున్నారని వెల్లడించారు. . అతను చేసిన తప్పులకు శిక్ష పడాల్సిందేనని అన్నారు. అతను ఎక్కడ కనిపించినా పోలీసులకు అప్పగించాలని ప్రజలను కోరారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులను, కార్యకర్తలను తిడుతుంటే వద్దని జగన్ ఏనాడు చెప్పలేదని వివరించారు. ప్రజలు కొట్టిన దెబ్బకు మాజీ ముఖ్యమంత్రి జగన్ బిత్తర చూపులు చూస్తున్నారని అన్నారు.

# వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికి ఝలక్..



**○ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బోర్డు రాజీనామా ఆమోదం**

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాటి వైసీపీ ప్రభుత్వ పెద్దల అండదండలతో కొనసాగిన ప్రధాన యూనియన్ల కార్యవర్గం రాజీనామా బాట పట్టింది. ముఖ్యంగా క్రికెట్‌కు ఉన్న ఆదరణ అంత ఇంతా కాదు.

ఏపీలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నాటి వైసీపీ ప్రభుత్వ కనుసన్ననలో నడిచింది. వైసీపీ సీనియర్ నాయకుడు, ఎంపీ విజయసాయి రెడ్డి కి చెందిన కుటుంబ సభ్యులు ఏసీఏను చేజిక్కించుకుని ఐదేండ్ల పాటు ఇష్టారాజ్యంగా వ్యవహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతో ఏసీఏపై కూటమి నేతలు గురిపెట్టారు. ఇందులో భాగంగా ఆదివారం విజయవాడలో ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడుగా కొనసాగుతున్న శరత్‌చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు రోహిత్ రెడ్డి, కార్యదర్శి గోపినాథ్ రెడ్డితో సహ సభ్యులు రాజీనామా చేశారు. ఈ రాజీనామాను సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అదేవిధంగా సెప్టెంబర్ 8న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరుపాలని సమావేశం తీర్మానించింది.

నెల రోజుల వరకు ఏసీఏ నిర్వహణకు గాను ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఎన్నికలను నిర్వహించేందుకు నిమ్మగడ్డ రమేశ్‌కుమార్‌ను ఎన్నికల అబ్జర్వర్‌గా నియమించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యేవిష్ణుకుమార్‌రాజు , జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో జగమంత అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసి లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం నింపుతాం.

**78 ఎకరాలు... రూ.399 కోట్లా..?**

పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం పెదరావురులో 78 ఎకరాల స్థలం కొన్నారు. ఇక్కడ రైతుల నుంచి ఎకరా రూ. 90 లక్షల నుంచి కోటి రూపాయలకు కొనుగోలు చేశారు. ప్రభుత్వానికి మాత్రం రూ. 399 కోట్లకు విక్రయించారు. ఇక్కడ ఒక్క చోటే దాదాపు రూ. 300 కోట్ల ప్రజాధనం దోచుకున్నారు. ఈ లే అవుట్లో 3792 మంది లబ్ధిదారులకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. మొదటి విడతలో 1900 ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. నాలుగేళ్లు అవుతోన్న ఇప్పటికి నిర్మించింది 489 ఇళ్లే. అది కూడా అరకొర వసతులతో. అలాగే సిరిపురం లేఅవుట్ లో 9735 లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు అయ్యాయి. మొదటి విడతలో 3338 ఇళ్లు నిర్మించాలి. కానీ ఇప్పటికి నిర్మించింది 250 ఇళ్లే. నివాసం ఉంటున్నది మూడు కుటుంబాలే. దవులూరు లే అవుట్లో 356 ఇళ్లు మంజూరు అయితే పూర్తి చేసింది 86 మాత్రమే. ప్రతి లే అవుట్లో సవాలక్ష సమస్యలు. బటన్లు నొక్కా... బటన్లు నొక్కా అని పదే పదే చెప్పిన జగన్ గారూ ఎవరికి లబ్ధి చేకూర్చారో మాత్రం చెప్పలేదు.

**నెల రోజులు సమయం ఇవ్వండి**

తెనాలి నియోజకవర్గం పరిధిలో ఉన్న మూడు లేఅవుట్లను వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే ఉగాదికి ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరిగేలా చేస్తాం. అంతకు ముందు ఈ నెల రోజుల్లో ఎవరి ఇళ్ల స్థలం ఎక్కడుందో అర్థమయ్యే విధంగా లేఅవుట్ బయట రోడ్ నెంబర్, ఫ్లాట్ నెంబర్ తో బోర్డులను ఏర్పాటు చేస్తాం. లబ్ధిదారులను మోసం చేసిన కాంట్రాక్టర్లకు రెండు వారాల సమయం ఇస్తున్నాం. మధ్యలో వదిలేసిన ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టకపోతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కాలనీల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు రక్షిత మంచినీటిని అందించే ఏర్పాటు చేస్తాం. గృహ నిర్మాణ శాఖ నుంచి లబ్ధిదారులకు రావాల్సిన బకాయిలను విడుదల అయ్యేలా చేస్తాం. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. తెనాలి నియోజకవర్గంలో ఉన్న ఈ మూడు లేఅవుట్లను ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతాం.

**కదిలి వచ్చిన యంత్రాంగం**

గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాల పట్టాలు సమస్యలపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం కదిలివచ్చింది. గృహ నిర్మాణం శాఖ, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీ రాజ్, ట్రాన్స్ కో, పబ్లిక్ హెల్త్ డిపార్టమెంట్ అధికారులు హాజరై లబ్ధిదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇందు కోసం లేఅవుట్ల దగ్గర ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో లబ్ధిదారుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

# రైలు ప్రమాద ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి


(మొదటి పేజీ తరువాయి)

డీఆర్‌ఎంతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విశాఖ సీపీ సీపీ శంఖబ్రత బాగ్చీ , సంయుక్త ఎస్పీ ఫకీరప్ప విశాఖ రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు.

అగ్నిప్రమాదం ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. రైలులో నుంచి ప్రయాణికులందరూ దిగిపోయిన తరువాత రైలులో మంటలు చెలరేగాయని వివరించారు. వెంటనే రైల్వే సిబ్బంది, పోలీసులు అప్రమత్తమై నాలుగు అగ్నిమాపక యంత్రాల ద్వారా మంటలను ఆర్పి వేశారని తెలిపారు. దగ్ధమైన బోగీలను రైలు నుంచి వేరు చేసి తరలిస్తున్నారని వెల్లడించారు.

# ఏలూరు జిల్లాలో నకిలీ నోట్ల కలకలం..

**○రూ.40 లక్షల విలువైన దొంగనోట్లు స్వాధీనం**




ఏలూరు (జర్నలిస్ట్ ఫైల్) : ఏలూరు జిల్లా పోలీసులు దొంగ నోట్ల ముఠాను అరెస్ట్ చేశారు. వారి నుంచి 40 లక్షల విలువైన దొంగ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. 10లక్షల విలువైన నకిలీ నోట్లు ఇచ్చి 3 లక్షల ఇస్తే చాలు అంటూ సాధారణ ప్రజలను దొంగ నోట్ల ముఠా ఆశ పెడుతోంది. కొత్త బస్టాండ్ సమీపంలో ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ కిశోర్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

దొంగ నోట్ల వ్యవహారం వెలుగులోకి రావడంతో ఏలూరు జిల్లా ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దాదాపు 49 లక్షల రూపాయల విలువైన నకిలీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం దుమారం రేపింది. ఒక ముఠా ఉద్దేశపూర్వకంగానే కొన్ని రోజులుగా ఏలూరు జిల్లాలో అమాయక ప్రజలను మోసం చేస్తూ నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఏలూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ కిశోర్ నకిలీ నోట్ల ముఠాపై ప్రత్యేక నిఘా పెట్టారు. 108 లో అంబులెన్స్ డ్రైవర్ గా పని చేస్తున్న ఫణికుమార్ అనే వ్యక్తికి ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేశాడు. 10 లక్షల రూపాయల విలువైన ఒరిజినల్ నోట్లు ఇస్తే నీకు రూ. 40లక్షల విలువైన నకిలీ నోట్ల ఇస్తానని అతడితో చెప్పాడు. అయితే తన దగ్గర అంత మొత్తం లేదని, రూ. 3లక్షలు మాత్రమే ఉన్నాయని చెప్పాడు. ఆ మొత్తంతో అతడు ఒప్పందం కుదుర్చుకుని నకిలీ నోట్లను మార్పిడి చేసేందుకు ప్రయత్నించాడు.

అయితే, అంబులెన్స్ డ్రైవర్ కు అనుమానం వచ్చి అతడు తన స్నేహితుల దగ్గర ప్రస్తావించాడు. వాళ్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ప్రత్యేక నిఘా పెట్టారు. దొంగ నోట్లు చెలామణి చేసే వ్యక్తుల ఫోన్ కోసం వెయిట్ చేశారు. రాంబాబు, మధుసూదన్ రావు అనే ఇద్దరు వ్యక్తులు అంబులెన్స్ డ్రైవర్ ఫణికుమార్ కు ఫోన్ చేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో తాము ఉన్నామని, నోట్లు మార్పిడి చేసుకుందామని సమాచారం ఇచ్చారు. వెంటనే ఫణికుమార్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

త్రీ టౌన్ పోలీసులు నిఘా పెట్టి ఆ వ్యక్తులు రాగానే అదుపులోకి తీసుకున్నారు. దొంగ నోట్ల చెలామణిలో మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మధుసూదన్ రావు, రాంబాబులను అదుపులోకి తీసుకుని విచారించగా.. వారు పెద్ద ఎత్తున దొంగ నోట్ల మార్పిడి చేస్తున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. దొంగ నోట్ల ముఠా అరెస్ట్ నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ కిశోర్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఎవరికీ డబ్బులు ఊరికే రావని, అత్యాశకు పోతే అడ్డంగా మోసపోవడం ఖాయమన్నారు. దొంగ నోట్ల ముఠాలో ఇంకా ఎవరెవరు ఉన్నారు? ఎప్పటి నుంచి దొంగ నోట్లు చెలామణి చేస్తున్నారు? దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు పోలీసులు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
జన్మదిన శుభాకాంక్షలు, పొలిటికల్, స్వదేశాగమనం, లీగల్ ప్రకటనలు, క్లాసిఫైడ్స్, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, సినిమా, వివాహ మహోత్సవం, షష్టిపూర్తి మహోత్సవం మరియు అన్ని శుభకార్యాలు
ప్రకటనల విభాగం
76 61 80 59 68

# తెలంగాణ వార్తలు

## కేరళకు భారీ సాయం ప్రకటించిన అల్లు అర్జున్





హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) : వయనాడ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడిన ఘటనలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో వారిని ఆదుకునేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు, చిత్ర పరిశ్రమల నుంచి ఎందరో స్టార్స్ సాయం చేసి అండగా నిలిచారు. కాగా టాలీవుడ్ నుంచి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 25 లక్షల భారీ విరాళం అందించారు. ఈమేరకు కేరళలోని విపత్తు గురించి అల్లు అర్జున్ ఇలా ట్వీట్ చేశారు. 'వయనాడ్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన నన్ను చాలా బాధించింది. కేరళ ప్రజలు ఎల్లప్పుడూ నాకు చాలా ప్రేమను పంచారు. ఇప్పుడు కష్టాల్లో ఉన్నవారికి పునరావాసం కల్పించేందుకు నా మద్దతుగా కేరళ CM రిలీఫ్ ఫండ్‌కు రూ. 25 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగింది. వారి క్షేమం కోసం నా వంతు కృషి చేయాలనుకుంటున్నాను. మీ భద్రత, బలంగా నిలబడాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను.' అని అల్లు అర్జున్ చెప్పుకొచ్చారు.

## అబిడ్స్ లో కిడ్నాప్‌నకు గురైన బాలిక సురక్షితం



హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) : అబిడ్స్ లో కిడ్నాప్‌నకు బాలిక ప్రగతిని పోలీసులు రక్షించారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇనుముల నర్వలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాపర్‌ను బిహార్‌కు చెందిన ఎండీ బిలాల్‌గా గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా కేసును ఛేదించారు. బాలికను సురక్షితంగా తీసుకువచ్చిన పోలీసులకు తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అసలేమైదంటే అబిడ్స్‌లోని కట్టెలమండిలో చిన్నారి ప్రగతి ఇంటి బయట ఆడుకుంటోంది. అటుగా వచ్చి ఓ వ్యక్తి చాక్లెట్ ఆశ చూపించి పాపను ఆటోలో ఎక్కించుకుని వెళ్లిపోయాడు. అయితే, కొద్దిసేపటి తరువాత పాప కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన అబిడ్స్ పోలీసులను ఆశ్రయించారు. అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో పాప ఆడుకుంటుండగా.. ఓ వ్యక్తి ఆటోలో ఎక్కించుకుని తీసుకెళ్లిన దృశ్యాలు కనిపించాయి. కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐదు బృందాలతో గాలించి పాపను రక్షించారు.

# 2024: ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్: ఉత్తమ చిత్రం బలగం.. ఉత్తమ నటుడు నాని

హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) : 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ -2024 వేడుక శనివారం రాత్రి హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్ర పరిశ్రమలకు చెందిన నటీనటులు ఈ వేడుకకు హాజరయ్యారు. పలువురు నటీమణులు తమ ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా, వింధ్య విశాఖ వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ ఉత్సవంలో రాశీఖన్నా, అపర్ణ బాలమురళీ, సానియా ఇయాపాన్, గాయత్రీ భరద్వాజ్ తదితరుల ప్రదర్శన ఆహూతులను అలరించింది. నామినేషన్స్ జాబితాలో ఉన్న వారిలో విజేతలను ప్రకటిస్తున్న సమయంలో వేడుక మొత్తం విజిల్స్ చప్పట్లతో మార్మోగిపోయింది.

చిన్న చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న 'బలగం' ఉత్తమ చిత్రంగా నిలవడంతో పాటు, ఉత్తమ దర్శకుడిగా వేణు అవార్డు అందుకున్నారు. 'దసరా'లో నటనకు గానూ నాని, కీర్తి సురేష్‌లు ఉత్తమ నటీనటులుగా ఎంపికయ్యారు. ఉత్తమ పరిచయ దర్శకుడి అవార్డును ఇద్దరు అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల (దసరా), శౌర్యువ్ (హాయ్ నాన్న) ఇద్దరి సినిమాల్లోనూ నాని కథానాయకుడిగా నటించడం మరో విశేషం. 'బేబీ' చిత్రానికి కూడా వివిధ విభాగాల్లో అవార్డులు లభించాయి.




**69 శోభ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 తెలుగు విజేతలు వీళ్లే..**

ఉత్తమ చిత్రం: బలగం, ఉత్తమ నటుడు: నాని (దసరా) ఉత్తమ నటి: కీర్తి సురేష్ (దసరా) ఉత్తమ దర్శకుడు: వేణు యెల్దండి (బలగం), ఉత్తమ పరిచయ దర్శకుడు: శ్రీకాంత్ ఓదెల (దసరా), శౌర్యువ్ (హాయ్‌నాన్న),ఉత్తమ చిత్రం (క్రిటిక్స్): సాయి రాజేష్ (బేబీ), ఉత్తమ నటి (క్రిటిక్స్): వైష్ణవి చైతన్య (బేబీ) ఉత్తమ నటుడు (క్రిటిక్స్): నవీన్ పొలిశెట్టి (మిస్ శెట్టి, మిస్టర్ పొలిశెట్టి), ప్రకాశ్‌రాజ్ (రంగమార్తాండ), ఉత్తమ సహాయ నటుడు: రవితేజ (వాల్తేరు వీరయ్య), బ్రహ్మానందం (రంగమార్తాండ)ఉత్తమ సహాయ నటి: రూప లక్ష్మీ (బలగం),ఉత్తమ గాయకుడు: శ్రీరామచంద్ర (ఓ రెండు ప్రేమ మేఘాలిలా.. బేబీ) , ఉత్తమ గాయని: శ్వేత మోహన్ (మాస్టారు.. మాస్టారు.. సార్), ఉత్తమ గేయ సాహిత్యం: అనంత్ శ్రీరామ్ (ఓ రెండు ప్రేమ మేఘాలిలా.. బేబీ), ఉత్తమ సంగీతం: విజయ్ బుల్గానిన్ (బేబీ), ఉత్తమ సినిమాటోగ్రఫీ: సత్యన్ సూరన్ (దసరా),ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: కొల్లా అవినాష్ (దసరా),ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్ (ధూమ్ ధామ్ దోస్తానా.. దసరా)

**69వ శోభ ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 తమిళ చిత్రాల విజేతలు వీళ్లే**

ఉత్తమ చిత్రం: చిత్త (తెలుగులో చిన్నా),ఉత్తమ నటుడు: విక్రమ్ (పొన్నియిన్ సెల్వన్2),ఉత్తమ నటి: నిమేషా సజయన్ (చిత్త), ఉత్తమ దర్శకుడు: ఎస్‌యూ అరుణ్ కుమార్ (చిత్త),ఉత్తమ చిత్రం (క్రిటిక్స్): వెట్రిమారన్ (విడుదలై పార్ట్-1), ఉత్తమ నటుడు (క్రిటిక్స్): సిద్దార్థ్ (చిత్త),ఉత్తమ నటి (క్రిటిక్స్): ఐశ్వర్య రాజేశ్ (ఫర్హానా), అపర్ణ దాస్ (దాదా),ఉత్తమ సహాయ నటుడు: ఫహద్ ఫాజిల్ (మామన్నన్),ఉత్తమ సహాయ నటి: అంజలి నాయర్ (చిత్త), ఉత్తమ గాయకుడు: హరిచరణ్ (పొన్నియిన్ సెల్వన్2),ఉత్తమ గాయని: కార్తికా వైద్యనాథన్ (చిత్త),ఉత్తమ గేయ సాహిత్యం: ఇలంగో కృష్ణన్ (అగ నగ.. పొన్నియిన్ సెల్వన్2),ఉత్తమ సంగీతం: దిబు నినాన్ థామస్, సంతోష్ నారాయణన్ (చిత్త),ఉత్తమ సినిమాటోగ్రఫీ: రవి వర్మన్ (పొన్నియిన్ సెల్వన్2)

## కరీంనగర్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహశీల్దార్



కరీంనగర్ (జర్నలిస్ట్ ఫైల్) : ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరకట్టాలని పాలకులు ఎంతగా ప్రయత్నిస్తున్నా కొందరు అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రజలకు పనులు చేయాలంటే ఎంతో కొంత డిమాండ్ చేసి తీసుకుంటున్నారు. తెలంగాణలో మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కాడు. ఓ రైతు పహాణీ పత్రం కోసం వెళితే తహశీల్దార్ పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేసి అడ్డంగా దొరికిపోయాడు. కరీంనగర్ జిల్లా ఓదెల మండలం కొమిరె గ్రామానికి చెందిన కాడం తిరుపతి అనే రైతు ఇటీవల తాను కొనుగోలు చేసిన భూమిని తండ్రి మల్లయ్య పేరిట పట్టా చేసుకోవడానికి పలుమార్లు తహశీల్దార్ జాహేద్ పాషాను సంప్రదించాడు. ఆయన రూ. 50వేలు లంచం డిమాండ్ చేయడంతో మూడు దఫాలుగా ఆయన అసిస్టెంట్ ధర్మేందర్‌కు లంచం ముట్టజెప్పాడు. అయినా పట్టా ఇవ్వకపోవడంతో ప్రజావాణికి ధరఖాస్తు చేసుకున్నాడు. దీంతో పట్టాదారు పాసుపుస్తకం వచ్చింది. అయితే బ్యాంక్ రుణం తీసుకునేందుకు గానూ పహాణీ నకలు అవసరం కావడంతో తిరుపతి మళ్లీ తహసీల్దార్ వద్దకు వెళ్లాడు. మరో రూ. పదివేలు లంచంగా ఇస్తేనే పహాణీ నకలు పత్రాలు ఇస్తానని చెప్పడంతో ఇక లంచం ఇవ్వలేని తిరుపతి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. నిన్న జుహేద్ పాషా డ్రైవర్ అంజద్ పాషా, సహాయకుడు దాసరి ధర్మేందర్‌కు రైతు లంచం ఇస్తుండగా, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెట్టును ఢీకొన్న వాహనం - ముగ్గురు మృతి

అమ్రాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) : వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన అమ్రాబాద్‌లో జరిగింది. అమ్రాబాద్ సిఐ శంకర్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు మేడ్చల్ జిల్లా మత్స్యబొల్లారంకు చెందిన మాచర్ల కిషన్ కన్నయ్య (22) తన ముగ్గురు స్నేహితులతో కలిసి శనివారం అర్ధరాత్రి కారులో శ్రీశైలం జలాశయం సందర్శనకు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి సమీపంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిషన్ కన్నయ్యతోపాటు మరో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కోంపల్లికి చెందిన సాయిప్రకాశ్ తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం నంద్యాల జిల్లా సున్నిపెంటకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కంటైనర్‌లో 800 కిలోల గంజాయి సీజ్



హైదరాబాద్(జర్నలిస్ట్ ఫైల్): హైదరాబాద్‌నగరంలోని పెద్ద గోల్కండ వద్ద గల ఔటర్ రింగ్‌రోడ్డుపై ఓ కంటైనర్‌లో 800 కిలోల గంజాయిని బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కంటైనర్ పెద్ద అంబర్‌పేట్ వైపు నుంచి గచ్చిబౌలి వైపు వస్తున్నదని చెప్పారు. గంజాయిని ఒడిశా నుంచి తరలిస్తున్నట్టు గుర్తించారు. కాగా, మీడియా సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

## స్నేహితుల దినోత్సవం రోజున విషాదం...

**○కేబుల్ బ్రిడ్జిపై నుంచి పడి ఇద్దరు మృతి**



హైదరాబాద్ (జర్నలిస్ట్ ఫైల్) : స్నేహితుల దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్రంలో విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామానికి చెందిన యువకులు స్నేహితులు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో వాటిల్లిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గ్రామానికి చెందిన రోహిత్ (26) హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే శనివారం శెలవు దినం ఆదివారం స్నేహితుల దినోత్సవం కావడంతో అదే గ్రామానికి చెందిన బాలప్రసన్న (25) అనే మరో స్నేహితుడితో కలిసి శనివారం హైదరాబాద్ కు వెళ్లారు. ఈ క్రమంలో ఇద్దరు స్నేహితులు హైదరాబాదులో బైక్ పై కేబుల్ బ్రిడ్జి మీదుగా వెళుతున్న క్రమంలో బైక్ డివైడర్ ని ఢీకొట్టడంతో యువకులు ఇద్దరు బ్రిడ్జిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు వెంటనే హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి చేరుకొని మృతులను స్వగ్రామం విప్పర్లకి తరలిస్తున్నారు. చనిపోయిన ఇద్దరూ యువకులు కావడంతో విప్పర్ల గ్రామంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది.

## ఇజ్రాయిల్ దాడి .. 15 మంది మృతి



కైరో (జర్నలిస్ట్ ఫైల్) : తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ప్రపంచ దేశాలు హితవు పలుకుతున్నా.. గాజాపై ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తోంది. తాజాగా గాజా సిటీలోని షేక్ రద్వాన్ సమీపంలో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్న పాఠశాలపై ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలో సుమారు 15 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు హమాస్ నడుపుతున్న ప్రభుత్వ మీడియా తెలిపింది. హమాస్ కమాండ్ సెంటర్‌గా, ఉగ్రవాదులను దాచి పెట్టేందుకు, ఆయుధాల తయారీకి ఈ పాఠశాలను వినియోగిస్తున్నట్లు ఇజ్రాయిల్ ఆర్మీ ఆరోపించింది. ఈ ఆరోపణలను హమాస్ ఖండించింది. ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌పై రెండు దాడులు జరిగిన కొన్ని గంటల తర్వాత ఈ ఘటన చోటు చేసుకున్నట్లు హమాస్ తెలిపింది. స్థానిక హమాస్ కమాండర్ సహా తొమ్మిది మంది ఈ దాడుల్లో మరణించారు.


## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు



కేదార్‌నాథ్ (జర్నలిస్ట్ ఫైల్) : కేదార్‌నాథ్ లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పలు చోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. ఈక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 15మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజరు, వారిని తరలించాలని రుద్రప్రయాగ్ కలెక్టర్‌కు సూచించారు. దీంతో అధికారులు హెలికాప్టర్ ద్వారా 12మందిని ఉత్తర కాశీకి తరలించారు. మరో ముగ్గురు ఇంకా కేదార్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.


## కోచింగ్ సెంటర్ లిఫ్ట్‌లో ఇరుక్కున్న విద్యార్థులు





ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్) : ఢిల్లీ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద నీరు చేరి ముగ్గురు విద్యార్థులు మఅతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి విదితమే. దీంతో కోచింగ్ సెంటర్లలో భద్రతా ప్రమాణాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో.. ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లిఫ్ట్‌లో 45 నిమిషాలపాటు విద్యార్థులు ఇరుక్కున్న ఘటన యుపిలోని లఖ్‌నవూలో శనివారం జరిగింది. లఖ్‌నవూలోని గోమతినగర్‌లో ఉన్న ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులు లిఫ్ట్‌లో కిందకు దిగుతుండగా అది ఒక్కసారిగా ఆగిపోయింది. ఎంతకూ లిఫ్ట్ తెరుచుకోకపోవడంతో వారు భయాందోళనకు గురయ్యారు. కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి కాల్ చేసినా వారు స్పందించపోవడంతో శోభా సింగ్ అనే విద్యార్థిని తన భర్తకు ఫోన్ చేసి విషయం చెప్పారు. దీంతో అతడు వెంటనే కోచింగ్ సెంటర్‌కు చేరుకొని యాజమాన్యానికి తెలిపాడు. వెంటనే లిఫ్ట్‌లోని సమస్యను పరిష్కరించాలని కోరాడు. వారు స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లిఫ్ట్ ఆపరేటర్ సహాయంతో లోపాన్ని సరిచేసి విద్యార్థులను కాపాడారు. లిఫ్ట్‌కు సంబంధించిన మాస్టర్ కీ సెక్యూరిటీ గార్డు వద్ద లేకపోవడంతో జాప్యం జరిగినట్లుగా యాజమాన్యం వెల్లడించింది.

## శారీరక దండన విద్యలో భాగం కాదు



బిలాస్‌పూర్ (జర్నలిస్ట్ ఫైల్) : క్రమశిక్షణ లేదా చదువు పేరుతో పాఠశాలలో విద్యార్థులను శారీరక హింసకు గురిచేయడం దారుణమని ఛత్తీస్‌గఢ్ హైకోర్టు వ్యాఖ్యానించింది. పిల్లలను సంస్కరించేందుకు శారీరక దండనకు గురిచేయడం విద్యలో భాగం కాదని చీఫ్ జస్టిస్ రమేశ్ సిన్హా, జస్టిస్ రవీంద్ర కుమార్ అగర్వాల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ జులై 29న తన ఉత్తర్వుల్లో పేర్కొంది. చిన్నారులను దండించడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించడమేనని తెలిపింది. చిన్నగా ఉండటం వలన పిల్లలను పెద్ద వారి కంటే తక్కువగా మార్చలేరని కోర్టు పేర్కొంది. పిల్లలను సంస్కరించే పేరుతో వారిని దండించడం, క్రూరంగా వ్యవహరించడం విద్యలో భాగం కాదని స్పష్టం చేసింది. సుర్గుజా జిల్లాలోని అంబికాపూర్‌లోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్ టీచర్ సిస్టర్ మెర్సీ అలియాస్ ఎలిజబెత్ జోస్ (43)పై ఫిబ్రవరిలో పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. 6వ తరగతి చదవుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు ప్రేరేపించారని పిటిషనర్ తరపు న్యాయవాది రజత్ అగర్వాల్ తెలిపారు. విద్యార్థిని సూసైడ్ నోట్ ఆధారంగా ఎలిజిబెత్ జోస్‌ను అరెస్ట్ అయ్యారు. తనపై ఎఫ్ఐఆర్‌ను, చార్జిషీట్‌ను రద్దు చేయాలంటూ ఎలిజిబెత్ జోస్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద



హాలహర్వి (జర్నలిస్ట్ ఫైల్) : పశ్చిమ ప్రాంతాలకు తాగు, సాగు నీరు అందించే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుందని డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో జలాశయానికి 1,36,574 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం జలాశయంలో 1631.26 అడుగులకుగాను 98.88 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. ఇన్ ఫ్లో దృష్టిలో ఉంచుకొని వివిధ కాల్వలకు, నదికి 1,30,855 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# జాతీయం/అంతర్జాతీయం

## మనుబాకర్‌కు అరుదైన గౌరవం



పారిస్ (జర్నలిస్ట్ ఫైల్) : పారిస్ ఒలింపిక్స్ పోటీల ముగింపు వేడుకల్లో భారత షూటర్ మను బాకర్ కు అరుదైన గౌరవం లభించింది. మనుబాకర్ పతాకధారిగా వ్యవహరించనున్నారని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రకటన విడుదల చేసింది. మనుబాకర్ ఈ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించి చరిత్ర సఅష్టించారు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో నాలుగో స్థానంలో నిలిచారు. తఅటిలో మరో కాంస్య పతకాన్ని కోల్పోయారు. మరోవైపు పురుష పతాకధారి ఎవరనేది ఇంకా ఖరారు కాలేదు. ఆగస్టు 11న ఒలింపిక్స్ ముగింపు వేడుకలు జరగనున్నాయి.

## బీహార్ సీఎం కార్యాలయానికి బాంబు బెదిరింపు



పాట్నా (జర్నలిస్ట్ ఫైల్): బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కార్యాలయానికి బాంబు బెదిరింపు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో సీఎం కార్యాలయ భద్రతా వ్యవస్థను మరింత అప్రమత్తం చేశారు. కార్యాలయ ప్రాంగణంలో అణువణువు తనిఖీలు నిర్వహిస్తున్నారు. తీవ్రవాద సంస్థ అల్ ఖైదా పేరుతో సీఎం కార్యాలయానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సెక్రటేరియట్ పిఎస్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తరువాత ఏటీఎస్ కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించింది.

## హెచ్1 బీ వీసాదారులకు భారీ ఊరట..

ఢిల్లీ(జర్నలిస్ట్ ఫైల్): హెచ్1 బీ వీసాదారులకు భారీ ఊరట లభించింది. వారి భాగస్వాములు పని చేయడానికి అనుమతించే నిబంధనను కొలంబియా కోర్టు సమర్థించింది. కాగా జీవిత భాగస్వాములు కూడా పని చేసేందుకు అవకాశమిచ్చే నిబంధనను సవాలు చేస్తూ 'సేవ్ జాబ్స్ USA అనే సంస్థ వేసిన పిటిషన్‌ను కొలంబియా కోర్టు కొట్టివేసింది. భాగస్వాములకు ఉద్యోగాలివ్వరాదని, స్థానికులకే ఛాన్సులివ్వాలని కోరుతూ సంస్థ పిటిషన్‌లో కోరింది. దాన్నితోసిపుచ్చిన కోర్టు, నిబంధనల విషయంలో DHS ఇమిగ్రేషన్ చట్టం విస్తృత అధికారాలను కల్పిస్తుందని పేర్కొంది.

## ఆత్మకూరులో మంత్రి ఆనం పర్యటన



**ఆత్మకూరు (జర్నలిస్ట్ ఫైల్) :** నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. మంత్రికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. పట్టణంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి పరిశీలించారు. అక్కడికి ల్యాబ్‌ను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## జగన్ ఒక్కరే రూ.2 లక్షల కోట్ల దోపిడీ చేశారు: ఆదినారాయణ రెడ్డి



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీని గత ప్రభుత్వం సర్వనాశనం చేసిందని భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. వైకాపాను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఆ పార్టీ వాళ్లు మళ్లీ అధికారంలోకి వస్తామని గొప్పలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌ను పులివెందులలో కూడా ఓడిస్తామన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాబోతున్నాయి. సంక్షేమ పథకాలు వంద శాతం అమలు చేస్తాం. ప్రధాని మోదీ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పోలవరం బాధ్యత తమదే అని కేంద్రం చెప్పింది. అమరావతికి రూ. 15 వేల కోట్లు కేటాయించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రూ. 5 లక్షల కోట్లు దోచేశారు. జగన్ ఒక్కరే రూ. 2 లక్షల కోట్ల దోపిడీ చేశారు. వైకాపాలో మిగిలిన నేతలు రూ. 3 లక్షల కోట్లు దోచేశారు. అక్రమాలకు పాల్పడిన వైకాపా నేతలంతా జైలుకు పోవడం ఖాయం. 60 నెలల జగన్ పాలనలో ఏనాడూ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదు. సీఎం చంద్రబాబు అధికార పగ్గాలు చేపట్టగానే ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చారు" అని ఆదినారాయణ రెడ్డి తెలిపారు.

## సీఎం చంద్రబాబు పాలనలో ఏపీ అభివృద్ధి పరుగులు..



**తిరుపతి (జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో కేంద్రమంత్రికి అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం శ్రీనివాసవర్మ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని కేంద్ర మంత్రి చెప్పారు. గత ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెన్నకి పోయిందని ఆయన మండిపడ్డారు. జగన్ అనే గ్రహణం కారణంగా ఏపీలో దేవాలయాలను కూడా ఎవ్వరూ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని శ్రీనివాసవర్మ చెప్పారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లోనూ ఏపీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అమరావతి అభివృద్ధికి రూ. 15వేల కేటాయించారని, ఇచ్చిన హామీ మేరకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఏపీ కష్టాలు మరిన్ని తీరనున్నాయని వెల్లడించారు. వైసీపీ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలతోపాటు కొత్త పరిశ్రమలను సైతం ఆహ్వానిస్తున్నట్లు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ప్రకటించారు.

## విశాఖ రైల్వే స్టేషన్‌లో భారి అగ్ని ప్రమాదం



**విశాఖ (జర్నలిస్ట్ ఫైల్) :** విశాఖ రైల్వే స్టేషన్ లో ఆదివారం ఉదయం భారి అగ్ని ప్రమాదం సంభవించింది. ఉదయం 6.20 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ లోని 4 వ నెంబర్ ఫ్లాట్ ఫారంకు చేరుకున్న కోర్బా %-% విశాఖపట్నం(18517) కోర్బా ఎక్స్ప్రెస్ లోని 4 ఎసి కోచ్ లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఉదయం 9:30 గంటలకు బి8 లో ప్రారంభమైన మంటలు బి6, బి7, ఎం1 కోచ్ లకు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదం లో బి8, బి6, బి7, ఎం1 కోచ్ లు పూర్తిగా దద్ధం అయ్యాయి. రైలు స్టేషన్ లో ఆగి ఉన్న సమయం లో ప్రమాదం సంభవించడం తో ప్రాణ నష్టం తప్పింది. సకాలంలో స్పందించిన విశాఖపట్నం సిటి పోలీస్ , జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ , అగ్ని మాపక సిబ్బంది 4 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న విశాఖపట్నం సిటీ జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకిరప్ప , డిఆర్ఎం సౌరవ్ ప్రసాద్ పరిస్థితి ని సమీక్షిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ రైలు ఈ రోజు మధ్యాహ్నం విశాఖపట్నం –నుండి కడప వెళ్ళవలసిన తిరుమల ఎక్స్ప్రెస్ గా తెలుస్తుంది.

# వడ్డాదిలో యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ




**అనకాపల్లి (జర్నలిస్ట్ ఫైల్) :** మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని ఎస్సై డి. ఈశ్వరరావు కోరారు. అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం వడ్డాదిలో నిర్వహించిన 2.5కే రన్, అవగాహన ర్యాలీని గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మద్యం, ఇతరత్రా మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దన్నారు. ఒకసారి కేసులో డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే జీవితాలు నాశనం అయిపోతాయి అన్నారు. డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నవారికి సహాయం చేసేవారు కూడా ఉండరు అన్నారు. విద్యార్థి దశలో ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలుకి చేరుకోవచ్చు అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పనిచేస్తుందన్నారు. రన్నింగ్ పోటీలలో, మారథాన్ వాకింగ్ పోటీలలో విజేతలుగా నిలిచినవారికి నగదు పురస్కారం ప్రశంసాపత్రాలు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ అవగాహన ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జడ్పిటిసి దొండా రాంబాబు, ఉత్తరాంధ్ర రక్తదాన ప్రచారకర్త వినోద్ బాలు, గ్రామ పెద్దలు, యువకులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 4 నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి(జర్నలిస్ట్ ఫైల్):** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ముహూర్తం ఖరారు చేసింది. అక్టోబర్ 4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రెండు నెలల సమయం ఉన్నందున, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తఅత ఏర్పాట్లు చేయాలని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శ్రీవారి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై జరిగిన తొలి సమావేశంలో టీటీడీ అదనపు ఈవో ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, లడ్డూ బఫర్ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, కళాబఅందాల కార్యక్రమాలు, ఉద్యానవన శాఖ, ట్రాన్స్‌పోర్ట్, కళ్యాణ కట్ట, గోశాల,శ్రీవారి సేవకులు, టీటీడీ విజిలెన్స్ విభాగం భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# తాడేపల్లిలో యువతిపై ప్రేమోన్మాది దాడి



**తాడేపల్లి(జర్నలిస్ట్ ఫైల్) :** గుంటూరు జిల్లా తాడేపల్లిలో దారుణం చోటుచేసుకుంది. నర్సుగా పనిచేస్తున్న యువతి (23)పై ప్రేమోన్మాది దాడికి పాల్పడ్డాడు. వడ్డేశ్వరంలోని హాస్టల్ వద్ద బ్లేడుతో దాడి చేశాడు. ఈ ఘటనలో యువతికి గాయాలయ్యాయి. ఘటనాస్థలాన్ని తాడేపల్లి పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణా జిల్లాకు చెందిన యువతి ఓ ప్రైవేటు వైద్యకళాశాలలో మూడేళ్లుగా నర్సుగా పనిచేస్తోంది. వైద్యకళాశాలకు చెందిన హాస్టల్‌లోనే ఉంటూ విధులకు హాజరవుతోంది. ఆదివారం సెలవు కావడంతో చర్చికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో యువతితో మాట్లాడేందుకు బందరు సమీపంలోని క్రోసూరుకు చెందిన క్రాంతి మౌళి యత్నించాడు. తాను ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకోవాలని కోరాడు. దీనికి ఆమె నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన క్రాంతి మౌళి.. తన వద్ద ఉన్న బ్లేడుతో యువతి మెడపై దాడి చేశాడు. భయంతో ఆ యువకుడిని పక్కకు నెట్టే క్రమంలో ఆమె చేతిపైనా గాయాలయ్యాయి. యువకుడు పారిపోయేందుకు యత్నించగా.. స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. యువతిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# ఈనెల 13,14న జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశం..




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** చెన్నయ్ నగరానికి తాగునీటిని అందించడంపై చర్చ ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటకు ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణా నదీయాజమాన్య సంస్థ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందిజేసిన కేఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ రాయ్ పురే సాచారాన్ని తెలుగు రాష్ట్రాక పంపారు. మరోవైపు గోదావరి యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఈ నెల 13న జరగనుంది. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతారామ బహుళార్థసాధక ప్రాజెక్టు పథకాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 13న జీఆర్ఎంబీ భేటీకి హాజరుకావాలంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు జీఆర్ఎంబీ సమాచారం పంపింది. ఈనెల 6న జరగాల్సిన ఈ సమావేశాన్ని తెలంగాణ అభ్యర్థన మేరకు గోదావరి బోర్డు ఈనెల 13కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. మరోవైపు గోదావరి–కావేరీ నదుల అనుసంధానంపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలపై చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఈ మేరకు ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం అందించారు. జిసి రివర్ లింక్ ప్రాజెక్టును ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలా కాలంగా చర్చ సాగుతోంది. ముందుగా సమ్మక్కసాగర్ నుంచి, తర్వాత ఇచ్చంపల్లి నుంచి నీటిని తరలించేందుకు ప్రతిపాదనలు చేశారు. ఎన్‌డబ్ల్యుడిఏ బోర్డు సమావేశంలో, ఇంద్రావతి నుండి కూడా కొత్త తరలింపు ప్రతిపాదించబడింది. ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాల నేపథ్యంలో 9న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని నిర్ణయించింది.

# అనంతపురం ఎస్బీఐ ఏటీఎంలో చోరీ



**అనంతపురం (జర్నలిస్ట్ ఫైల్) :** అనంతపురంలోని ఎస్బీఐ ఏటీఎంలో భారీ చోరీ జరిగింది. శనివారం అర్ధరాత్రి ఏటీఎంను గుర్తు తెలియని దొంగలు గ్యాస్ కట్టర్లతో పగులగొట్టి అందులో ఉన్న సుమారు రూ. 30 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఏటీఎంలో చోరీ జరిగిన విషయాన్ని గుర్తించిన స్థానికులు.. పోలీసులకు సమాచారమిచ్చారు. నాలుగో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం ఘటనాస్థలిలో ఆధారాలను సేకరించారు. పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈనెల 6న యువజనుల ఆత్మీయ సమావేశం : డి.వై.ఎఫ్.ఐ



**పశ్చిమ గోదావరి (జర్నలిస్ట్ ఫైల్):** ఈ నెల 6 వ తేదీన భీమవరం మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న త్యాగరాజ భవన్ లో జరగనున్న పశ్చిమగోదావరి జిల్లా యువజనుల ఆత్మీయ సమావేశంను జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వి.ఎన్ శర్మ, జి.ధనుష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సందర్భంగా శర్మ, ధనుష్ లు మాట్లాడుతూ ఈ సదస్సుకు ప్రముఖ విద్యావేత్త, ఎమ్.ఎల్.సి కె.లక్ష్మణరావు, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము తో పాటు ఇతర విద్యారంగ ప్రముఖులు ముఖ్య అతిధులుగా పాల్గననున్నట్లు తెలిపారు. యువజనుల కెరీర్ గైడెన్స్, దేశ భక్తి, దేశంలో, రాష్ట్రంలో యువతీ, యువకులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలు యువజనుల మనోవికాసానికి ఉపయోగపడే విజానదాయకమైన అంశాలతో సెమినార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే మేధోపరమైన అంశాలను, నిర్దిష్ట రంగంలో విజయం సాధించడానికి అవసరమైన సమాచార నైపుణ్యాలను ప్రముఖ విద్యావేత్తలు యువజనులతో చర్చించనున్నారని చెప్పారు. యువతీ యువకులు, విద్యార్థుల భవిష్యత్ కు ఎంతగానో ఉపయోగపడే ఈ సదస్సును యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ జిల్లా సహాయకార్యదర్శి పిల్లి చంటిబాబు, జిల్లా కోశాధికారి డి.రవితేజ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండలా మారిన సాగర్.. గేట్లు ఎత్తడానికి అధికారుల




**శ్రీశైలం(జర్నలిస్ట్ ఫైల్) :** గత వారం రోజులుగా శ్రీశైలం జలాశయానికి భారీ వరద వస్తుండటంతో 10గేట్లను ఎత్తి 5 లక్షల క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం పూర్తి స్థాయికి చేరుకుంటుంది. రేపు సాయంత్రానికి సాగర్ నిండనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 573 అడుగులకు చేరుకుంది. అలాగే సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 264 టీఎంసీలు దాటింది. ప్రస్తుతం శ్రీశైలం నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండటంతో.. రేపు సాయంత్రానికి డ్యామ్ పూర్తి స్థాయిలో నిండనుంది. దీంతో రేపు, లేదా ఎల్లుండి సాగర్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై డ్యామ్ అధికారులు ప్రకటన చేయాల్సి ఉండగా.. ఇప్పటికే సాగర్ నిండుతుండటంతో ఆయకట్టు రైతులు సంబరాల్లో మునిగిపోయారు.

## విశాఖ బీచ్ రోడ్డులో శారీ వాక్



**విశాఖ (జర్నలిస్ట్ ఫైల్) :** భారతదేశం అంటే గుర్తుకు వచ్చేది చీరకట్టు, సంప్రదాయం అని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. చేనేతను ప్రోత్సహిస్తూ 'ది స్పిరిట్ ఆఫ్ వైజాగ్ సొసైటీ' ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో శారీ వాక్ నిర్వహించారు. సుమారు 8 వేల మంది మహిళలు, విశాఖ యువతులు ఇందులో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చీరలో అమ్మతనం, కమ్మదనం ఉంటుందని తెలిపారు. భావితరాలు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. మహిళలకు స్ఫూర్తినిచ్చే ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు చెప్పారు. చీర నేయడంలో చేనేత కార్మికుల కష్టం ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నలు ఇప్పటికీ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఅషి చేస్తోందని అనిత తెలిపారు.

# ప్రజల మనిషి షడ్రక్ వర్ధంతి - ఉచిత మెడికల్ క్యాంపు



**కర్నూలు క్రైమ్ (జర్నలిస్ట్ ఫైల్) :** నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ప్రజల మనిషి, ఉద్యమ నిర్మాత కామ్రేడ్ షడ్రక్ అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ అన్నారు. ఆదివారం కామ్రేడ్ షడ్రక్ 4వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి హాజరై మాట్లాడారు. కామ్రేడ్ షడ్రక్ ప్రజా ఉద్యమ నిర్మాత అని అన్నారు. ఇల్లు లేని పేదల కోసం భూమిలేని పేదల కోసం పోరాటాలు నిర్వహించి వేలాదిమందికి జీవనాధారం చూపారని అన్నారు. జిల్లాలో కుల వివక్షకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపారని అన్నారు. టి.షడ్రక్ ఐటిఐ పూర్తి చేసిన తర్వాత పేపర్ మిల్లు లో అప్రెంటిస్‌గా చేరి కార్మిక సంఘం ఏర్పాటు చేసి కార్మికుల హక్కుల కోసం సమాన వేతనాల కోసం అనేక ఉద్యమాలు నిర్మించి నిర్బంధాలు ఎదుర్కొన్న ఘనత షడ్రక్ గారిదని అన్నారు. పేపర్ మిల్లు యాజమాన్యం కామ్రేడ్ టి షెడ్రక్ పై కచ్చగట్టి సహించలేక నాయకులను తొలగిస్తే ఉద్యమం ఆగిపోతుందని కార్మిక సంఘం బలహీన పడుతుందని అనుకుని మిల్లు నుండి టీ షడ్రక్ గారిని తొలగించిందని అయినప్పటికీ కార్మికుల హక్కుల కోసం త న జీవితాన్ని సంపూర్ణంగా అర్పితం చేసి అనేక ఉద్యమాలకు పోరాటాలకు బాటలు వేశారని చివరి కంటూ పేదల కోసం కార్మికుల కోసం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు . 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల రాజకీయ నాయకుల అహంకార అవినీతి వల్ల నేటికీ ఇల్లు లేని పేదలు భూమిలేని పేదలు వేలాది మంది లక్షల మంది ఉన్నారని అన్నారు. కామ్రేడ్ షడ్రక్ గారి స్ఫూర్తితో పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాడి పేదరిక నిర్మూలన కోసం పేదల జీవనాధారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఏపీ రైతు సంఘం తమ యొక్క కార్యక్రమాలను చేస్తూనే బహుముఖంగా సేవా తత్పరత కార్యక్రమాలను చేపడుతుందని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు %ఙ్ఖీఐ% అవినీతి అంతం డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో అవినీతి అక్రమాలపై నిరంతరం పోరాడుతుంది నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పించాలని జాబు క్యాలెండర్లు విడుదల చేయాలని కోతి యువకులను సక్రమ మార్గంలో పెట్టేదానికోసం నిరంతరం కఅషి చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాటి నిజాం నవాబుకు వ్యతిరేకంగా వీరోచిత రైతాంగ పోరాటం మొదలుకొని 2021లో ఢిల్లీలో వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం కాలం పాటు పోరాడినటువంటి చరిత్ర రైతు సంఘానికి ఉందని స్థానిక సమస్యలతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న హాస్పిటల్స్ డాక్టర్ల సహకారం తీసుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించే దానికోసం కఅషి చేస్తుందని వాటిలో భాగంగానే ఉంచాల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గ్రామ కమిటీ డివైఎఫ్ఐ గ్రామ కమిటీలు చేసినటువంటి కఅషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. కామ్రేడ్ టీ షడ్రక్ గారి వర్ధంతి సందర్భంగా అమిలియో హాస్పటల్ యాజమాన్యంఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని ఇలాంటి అనేక కార్యక్రమాలు భవిష్యత్తులో జరగాలని తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన అమీ లియో హాస్పిటల్ సిబ్బందిని గ్రామ డివైఎఫ్ఐ యువజన సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కమిటీలను కఅతజ్ఞతలు తెలిపాయి. ఉచిత వైద్య శిబిరంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా రైతు సంఘం గ్రామ కార్యదర్శి ఇస్మాయిల్ నాయకులు వెంకటయ్య లోకన్నా చిన్నబడే సాహెబ్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ గ్రామ కార్యదర్శి కిషన్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అంజి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు చాణిక్య రాము మనోహర్ శివ గోవర్ధన్ హరిబాబు రాజేష్ ప్రకాష్ విశ్వ వేణు తదితరులు పాల్గన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు 200 మంది సద్వినియోగం చేసుకున్నారు.

# మండలానికి ఒక అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి



**గోకవరం/ రాజానగరం, జర్నలిస్ట్ ఫైల్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాజానగరం నియోజకవర్గం లోని మూడు మండలాల లో అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాలని సి పి ఐ ఎమ్ ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలివెల వీరబాబు రాజానగరం నియోజవర్గ శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణని కోరారు. శనివారం సీతానగరం మండలం విచ్చేసిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం రాజానగరం నియోజకవర్గంలో అత్యధికంగా లేబర్ ఉన్నారని అన్నా క్యాంటీన్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో వారి ఆకలి తీర్చిన వారు అవుతారని తప్పనిసరిగా మూడు మండలాల్లోనూ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని పలివెల వీరబాబు శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణకు వివరించారు. దీనిపై స్పందించిన శాసనసభ్యులు తప్పనిసరిగా సాధ్య సాధ్యలను బట్టి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అని సి పి ఐ ఎమ్ ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలివెల వీరబాబు తెలిపారు.

## బాధిత మహిళలకుఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ సహకారంతో వీల్ చైర్ అందచేత

● 352 ఉపకర్ణములకు రిజిస్ట్రేషన్లు...




**గోకవరం, జర్నలిస్ట్ ఫైల్ :** జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన దివ్యాంగులు ఉపకరణముల గుర్తింపు శిబిరంలోగండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన కొమల్లపల్లి నాగవల్లి ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యింది ఆమెకు వీల్ చైర్ అవసర మని అత్యవసరంగా ఆమెకు వీల్ చైర్ అవసరమని ఎమ్మెల్యే కు విన్నవించగా ఈరోజు ఆమెకు వీల్ చైర్ జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ వెంటనే స్పందించి ఏర్పాటుచేసిన వీల్ చైర్ కాకినాడ జిల్లా జిల్లా విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహకార సంస్థ సహాయ సంచాలకులు పాటశెట్టి నారాయణమూర్తి, కాకినాడ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట ఎంపీడీవో వసంత్ కుమార్ కొత్త వీల్ చైర్ ఆమె భర్త సాంబశివుడికి అందజేయడం జరిగింది. ఈరోజు జరిగిన దివ్యాంగుల ఉపకరణాల శిబిరంలో బ్యాటరీ చార్జింగ్ సైకిల్ 87, మూడు చక్రంల సైకిల్ లు 36, వీల్ చైర్స్ 67, చంక కర్రలు66, శ్రవణ యంత్రములు 50, కృత్రిమ అవయవాలు 22 కాలిపర్స్01, బ్లైండ్ స్టిక్స్ 21, వాకింగ్ స్టిక్స్02 మొత్తం 352 ఉపకర్ణములకు రిజిస్ట్రేషన్లు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు!



**దేవరపల్లి, జర్నలిస్ట్ ఫైల్ :** బిడ్డ పుట్టిన గంటలోపులోనే ముర్రిపాలు పట్టించాలని దేవరపల్లి మండలం గౌరీపట్నం పిహెచ్సి వైద్యాధికారి జె సతీష్ పేర్కొన్నారు గౌరీపట్నం పిహెచ్సి పరిధిలో తల్లి పాలు వారోత్సవాలు శుక్రవారం నాడు ప్రారంభించారు ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ముర్రి పాలు వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు అనేక పోషకాలు లభిస్తాయని అన్నారు తల్లిపాలు బిడ్డ శారీరక మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు తల్లిపాలు శిశువుకు న్యూ మినీ యా అతి సార వ్యాధులు రాకుండా కాపాడుతుందని అన్నారు తల్లిపాలు పిల్లల మేధస్సును మెరుగుపరచడంలో ఎంతో సహకరిస్తుందని అన్నారు తల్లిపాలు బిడ్డకు ఇవ్వటం వలన తల్లికి రక్తపోటు మరియు స్థూలకాయం వచ్చే అవకాశాలు తగ్గిస్తుందని అన్నారు ఈ పాలు ఇవ్వడం వలన గర్భాశయ అండాశయ క్యాన్సర్ ప్రమాదం ఉండదని అన్నారు అదనపు బరువు తగ్గటానికి సహాయపడుతుందని అన్నారు గౌరీపట్నం అంగన్వాడి కేంద్రంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఏ శ్రీకృష్ణుడు హెచ్ ఎస్ వి అశోక్ వర్ధన్ హెచ్ వి కే జే ఎం జెస్సి ఎమ్మెల్యే హెచ్ వి సంధ్య శాంతి శ్రీ ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి ఎన్ ఎన్ వి సత్యనారాయణ కుమారి భారతి ఆర్లమ్మ ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## జేఎన్టీయూకేలో వృక్షాలు కాపాడతాం.



**కాకినాడ, జర్నలిస్ట్ ఫైల్ :** జెఎన్టియుకె ప్రాంగణంలో శనివారం యూనివర్శిటీలోని పెద్ద వృక్షాలను సంరక్షించేందుకు మరియు నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై రిలయన్స్ ప్రతినిధులతో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్ జి. మురళీకృష్ణ సమీక్ష నిర్వహించి పురాతన వృక్షాలను సందర్శించారు. ఈ సమీక్షలో ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జిజి. మురళీకృష్ణతో పాటు రెక్టార్ ప్రొ.కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, పూర్వ విద్యార్థి ప్రొ. బి. ఆర్. ఫణికుమార్, రిలయన్స్ కాకినాడ అసెట్ టెక్నికల్ హెడ్ వేణుగోపాలరాజు, సిఎస్ఆర్ హెడ్ పి. సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్. మురళీకృష్ణ మాట్లాడుతూ వారసత్వ సంపద పరిరక్షణలో భాగంగా యూనివర్శిటీలోని పురాతన వృక్షాలను సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలోని అతి పెద్ద వృక్షాలను ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అందంగా తీర్చిదిద్ది అనుబంధ కళాశాలలకు ఆదర్శంగా చూపిస్తామన్నారు. తద్వారా అనుబంధ కళాశాలల్లోని ఏదైనా పురాతన వృక్షాన్ని జెఎన్టియుకె నమూనాలో తీర్చిదిద్దేలా సహకరిస్తామన్నారు. జెఎన్టిటియుకె యూనివర్శిటీని గ్రీన్ క్యాంపస్ గా తీర్చిదిద్దేందుకు నీటి పునర్వినియోగం, హెరిటేజ్ వృక్షాల పరిరక్షణకు నమూనాలు రూపొందించేందుకు రిలయన్స్ సంస్థ సహకారం తీసుకుంటున్నామన్నారు. వృక్ష సంపదను సంరక్షించేందుకు గాను రిలయన్స్ సంస్థకు ప్రతిపాదనలు పంపించేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు.అనంతరం యూనివర్శిటీలోని పరీక్షల విభాగం, అలూమ్ని ఆడిటోరియం, హాస్టల్ రోడ్, ఓల్డ్ ఆడిటోరియం మరియు నక్షత్ర వనం వద్ద గల పురాతన వృక్షాలను రిలయన్స్ ప్రతినిధులతో కలిసి ఇన్చార్జి ఉపకులపతి ప్రొ. కెవిఎస్జి. మురళీకృష్ణ, అధికారులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ. కెవి. రమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి. రవీంద్రనాథ్, ఓఎస్ ప్రొ.డి. కోటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ ప్రొ. వి. శ్రీనివాసులు, ఏఈఈలు సిహెచ్.సన్నీ ఫ్రాన్సిస్, బి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చేయూతతో గిరిజనులకు సొంతింటి కల నేరవేరింది..



● జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**విజయవాడ, జర్నలిస్ట్ ఫైల్ :** గిరిజన లబ్ధిదారులు ఇళ్ళ కేటాయింపులో చెల్లించాల్సిన వాటాను ప్రభుత్వమే చెల్లించి సొంతింటి కలను నేరవేర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. జెఎన్ఎన్యు ఆర్యం పథకం కింద ఇంటిని కేచాయించేందుకు లబ్ధిదారులు చెల్లించాల్సిన వాటా కింద గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని శనివారం కలెక్టర్ జి. సృజన, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీతలు కలెక్టరేట్లోని ఆమె ఛాంబర్ నందు లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్సింగ్ నగర్ సమీపంలో నివాసం ఉంటున్న గిరిజన సామాజికవర్గం (ఎరుకుల)కు చెందిన ట్రాన్స్జెండర్ పాలపర్తి గౌరి, విభిన్నప్రతిభావంతురాలు మిండ్యాల మరియమ్మలకు ప్రభుత్వం జెఎన్ఎన్యుఆర్యం పథకం కింద రాజరాజేశ్వరిపేటలో ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. దయనీయ ఆర్థిక పరిస్థితి ఉన్న లబ్ధిదారులు గృహాలను పొందేందుకు లబ్ధిదారుల వాటా కింద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ఉన్నామని ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారుల పరిస్థితిని గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కరికి 66 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి గృహ నిర్మాణాన్ని చేయడం జరిగిందని ఆమె తెలిపారు. లబ్ధిదారులు చెల్లించాల్సిన వాటా కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నేరుగా నగరపాలక సంస్థకు చెల్లించి రాజరాజేశ్వరిపేటలో గృహాన్ని కేటాయించి సొంత ఇంటి కలను నేరవేర్చినట్లు జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు.

## కేరళ,వయనాడ్ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి, బాధితులను ఆదుకోవాలి.

● కర్నాకుల వీరాంజనేయులు




**గోకవరం, జర్నలిస్ట్ ఫైల్ :** కేరళ రాష్ట్రం, వాయనాడ్ లో కొండ చరియలు విరిగిపడి వందలాది మంది మృతి చెందడం తీవ్ర విచారకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు.కేరళ ప్రమాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని ,సానుభూతిని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ తరపున ప్రకటించారు. గోకవరం మండలం, రంప ఎర్రంపాలెం గ్రామంలో ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని, వాయనాడ్ జిల్లాలోని కొండ చర్యలు విరిగి వందలాది కుటుంబాలు వరదలో చిక్కిపోయి, బాహ్య ప్రపంచానికి సంబంధాలు తెగిపోయి బాధితులు తమ ఆర్తనాధాలతో రోధిస్తున్నారన్నారు. కేరళలో ఇలాంటి సంఘటనలు జరగడం పరిపాటిగా మారిందని అన్నారు. బాధితులకు వెంటనే నష్టపరిహారం పెంచి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఇటువంటి సంఘటనలు దేశంలో పెరిగి పోయాయి అని, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పర్యావరణ విపత్తులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన మ్యాపింగ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శిధిలాల కింద చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తేవాలన్నారు. వాతావరణ హెచ్చరిక వ్యవస్థలాగా కొండ చర్యల ప్రమాదాలపై హెచ్చరిక వ్యవస్థ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ డివిజన్ కార్యదర్శి డి సురేష్, ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 2019 నుంచి 2024 వరకు కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై శాఖల వారి విచారణ జరిపించాలి



**కాకినాడ, జర్నలిస్ట్ ఫైల్ :** వైకాపా పాలనలో 2019 నుండి 2024 వరకు జరిగిన నగరపాలక సంస్థ నిధుల దుర్వినియోగంపై శాఖల వారీగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వినతిపత్రం సమర్పించారు. గత ఐదేళ్ల అవినీతి వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సుమారుగా 600 కోట్ల రూపాయలు పైనే నగర పాలక సంస్థకు చెందిన ప్రజల సొమ్మును దోచుకున్నాడని వనమాడి చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వనమాడి జిల్లా కలెక్టర్ షాన్మోహన్కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వనమాడి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. స్మార్ట్ సిటీలో వేసిన రోడ్లకు ద్వారంపూడి తన అనుచరు ల ద్వారా కార్పొరేషన్లో వేసిన పనులకు దొంగ బిల్లులు సృష్టించి వాటిని దోచేశాడన్నారు. కాకినాడ ప్రజల కష్టాన్ని దోచుకున్న ద్వారంపూడికి ప్రజలు తగు రీతిలో బుద్ధి చెప్పారన్నారు. శాఖల వారీగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారి నియమించి విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో తాను ద్వారంపూడి అవినీతిపై ఆరోపణలు చేశానని వాటిని ఆధారాలతో కలెక్టర్కు వినతి పత్రాన్ని ఇచ్చినట్లు వనమాడి చెప్పారు. ద్వారంపూడి అవినీతిపై విడతల వారీగా బయటకు తెలియజేస్తామని వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిఆర్ అండ్ ఎస్ ఆర్ ఎమ్ జూనియర్ కళాశాల నందు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ.



**నెల్లూరు. జర్నలిస్ట్ ఫైల్ :** నెల్లూరు జిల్లా, చేజర్ల మండలం, చేజర్ల గ్రామంలోని సివిఆర్ అండ్ ఎస్ ఆర్ ఎమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాలలో రాణించగలరు అనే విషయాన్ని గుర్తించి విద్యార్థినీ విద్యార్థులు ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో కష్టపడకుండా జీవించేందుకు ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని ముఖ్యంగా ప్రభుత్వ స్కూల్స్, కాలేజీలలో చదువుకుంటేనే విలువలతో కూడిన విద్యను అభ్యసించే అవకాశం నేటి పరిణామాలు దృష్ట్యా ప్రభుత్వ స్కూల్స్ మరియు కళాశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించే దిశగా, అందుకు తగ్గట్టుగా అధ్యాపక సిబ్బందిని నియమించుకోవడం ఈ కార్యక్రమంలో మండల సోసైటీ అధ్యక్షులు బూదల్ల వీరరాఘవరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దుర్గప్రసాద్ రావు మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థి ,విద్యార్థునులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు పార్డ్ ఇండియా సహాయం



**దేవరపల్లి, జర్నలిస్ట్ ఫైల్ :** మండలంలోని యర్నగూడెం గ్రామంలో శుక్రవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించి సర్వం ధగ్ధం అయిన సంగతి విదితమే. ఈ నేపత్యంలో కట్టుబట్టలతో నిరాశ్రయులైన భాధితులకు గ్రామస్థులు పలురీతుల్లో సహాయ సహకారాలు అందిస్తున్నారు. అదే రీతిగా స్థానిక ప్రముఖ స్వచ్ఛంద సంస్థ పార్డ్ ఇండియా తమ వంతు సహాయంగా రెండు బస్తాల బియ్యాన్ని భాధిత కుటుంబ సభ్యులకు అందజేసింది. ఈ సందర్బంగా దాతలైన పార్డ్ ఇండియా వ్యవస్థాపకులు బి.వి. స్వామి,తదితర కమిటీ సభ్యులకు భాధిత కుటుంబసభ్యులు అడపాక రాము,గోవిందమ్మ లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లైన దేవరాజు అచ్యుతరావు, సోమశెట్టి వెంకట్రావు,డాక్టర్ సత్యనారాయణ,కొంపెల్ల బాబురావు,కంప్యూటర్ ఆపరేటర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల బహుమతి ప్రదినోత్సవం లో పాల్గొనాలి.

విపిఆర్ ని ఆహ్వానించిన నిర్వాహకులు.



**నెల్లూరు, జర్నలిస్ట్ ఫైల్ :** కీర్తిశేషులు పముజులు శ్రీనివాసులు - మహాలక్ష్మిల జ్ఞాపకార్థం గత 2 రోజులుగా ఇందుకూరు పేటలో జరుతున్న 11 వ ఆంధ్ర రాష్ట కబడ్డి పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిధిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారు. దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని విపిఅర్ నివాసంలో ఆంధ్ర రాష్ట బీచ్ కబడ్డి నిర్వాహకులు పముజులు రవి, ఏకొల్లు పవన్ రెడ్డి, మాదాల రమేష్ నాయుడు. దాసరి విజయకుమార్ తదితరులు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

## అటవీ శాఖ విభాగానికి సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలు బహుకరణ.



**నెల్లూరు, జర్నలిస్ట్ ఫైల్ :** నెల్లూరు డివిజనల్ అటవీ శాఖ వన విభాగము, పొదలకూరు రోడ్డు నందు అధికారులకు డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పటాలను జనసేన నాయకులు గునుకుల కిషోర్ శనివారం శనివారం బహూకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ నూతన ఫోటోలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ లు అధికారిక ఆధిపత్యం ఉహిస్తున్న నేపథ్యంలో వారి చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా ఉండాలని సంకల్పంతో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలను బహుకరించడం జరుగుతుందని తెలిపారు

## యండగండి లో తల్లిపాలు వారోత్సవాలు..



**ఉండి, జర్నలిస్ట్ ఫైల్ :** ఆకివీడు ప్రాజెక్టు ఎండగండి సెక్టర్ పరిధిలో ఎండగండి టు అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాలు వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ వి. నిర్మల ముఖ్యఅతిథిగా ఇచ్చేశారు. కిషోర్ బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉద్దేశించి నిర్మల మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందని తెలిపారు. పుట్టిన బిడ్డకు తల్లి మురిపాలు పట్టించాలన్నారు. మురుపాలు టీకా లా పనిచేస్తుందని వివరించారు. బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి పెరుగుదలకు తల్లిపాలు చక్కగా పనిచేస్తాయని తెలిపారు. అలాగే మండల పరిధిలోని ఉం ఖుదురు అంగనవాడి కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3.23 కోట్ల ఉద్యాన పంటల రాయితీ విడుదల...

**జిల్లా కలెక్టర్ ఆమోదంతో నేరుగా ఉద్యాన రైతుల ఖాతాల్లో జమ**
**జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్**

**విజయవాడ, జర్నలిస్ట్ ఫైల్ :** ఎన్టీఆర్ జిల్లాలో 2,387 మంది రైతులకు రూ. 3.23 కోట్ల మేర వివిధ ఉద్యాన పథకాల (2023- 34)కు సంబంధించి మొదటి విడతగా రూ. 3.23 కోట్లు ప్రభుత్వ రాయితీ విడుదలైందని.. జిల్లా కలెక్టర్ ఆమోదంతో రైతుల ఖాతాల్లో ఈ రాయితీ మొత్తాన్ని నేరుగా జమచేయడం జరుగుతోందని జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారమిక్కడ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన కింద 267 మంది రైతులకు రూ. 0.965 కోట్లు, జాతీయ వంట నూనెల మిషన్-ఆయిల్‌పాం కింద 661 మంది రైతులకు రూ. 1.614 కోట్లు, ఉద్యాన పంటల సమగ్రాభివృద్ధి పథకం కింద 1,459 మంది రైతులకు 0.649 కోట్లు రాయితీ విడుదలైనట్లు తెలిపారు. 2023-24కు సంబంధించి రెండో విడత నిధులు, 2022-23, 2021-22, 2020-21 సంవత్సరాలకు సంబంధించిన రాయితీ నిధులు కూడా త్వరలో విడుదలకానున్నట్లు రాష్ట్ర ఉద్యాన సంచాలకులు తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో 2024-25కు సంబంధించి వివిధ ఉద్యాన పథకాల పరిధిలో రాయితీ పొందేందుకు రైతులు ముందుకు రావాలని ఆయన కోరారు. పథకాల వివరాలకు ఉద్యాన రైతులు తమ గ్రామంలోని రైతుసేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులను సంప్రదించాలని సూచించారు.

# కలిసిపూడి లో మానవత ఆధ్వర్యంలో ప్రపంచ అవయవ దానం అవగాహన దినోత్సవం




**ఉండి, జర్నలిస్ట్ ఫైల్ :** ప్రపంచ అవయవ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలిసిపూడి ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుని ముదునూరి సుధారాణి అధ్యక్షత వాహించారు. సంస్థ అధ్యక్ష కార్యదర్సులు పెన్మెత్స రామకృష్ణంరాజు, గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ అవయవ దానం పై చాలా మందికి అవగాహన లేదు అన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు దీనిపై విస్తృతం గా అవగాహన కలిపించాలన్నారు.విద్యార్థి దశ నుంచే ఈ కార్యక్రమం చేస్తే మంచిదని తెలిపారు. కో ఛైర్మన్ దంగేటి రామలింగేశ్వర రావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాములపర్రు లో దోమల మందు పిచికారి



**ఉండి, జర్నలిస్ట్ ఫైల్ :** మండల పరిధిలోని పాముల పర్రు లో దోమల నిర్మూలనకు దోమల మందు పిచికారి గ్రామ సర్పంచ్ కేసన శాంతి కుమారి బలుసులరావు ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. గ్రామ పురవీధుల్లోని డ్రైనేజీలు రోడ్లు వెంబడి మంచినీటి చెరువుగట్టు పై దోమల మందు పిచికారి చేశారు. ఈ సందర్భంగా శాంతి కుమారి బలుసుల రావు మాట్లాడుతూ దోమల నిర్మూలనపై యుద్ధ ప్రాతిపదిను చర్యలు చేపట్టామన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. రెండు పూటలా తాగునీటికి ఇటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు యాదగిరి నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉండి తాసిల్దారుగా కె. నాగార్జున.



**ఉండి, జర్నలిస్ట్ ఫైల్:** ఉండి తాసిల్దా రుగా కే. నాగార్జున పదవి బాధ్య తలు శనివారం చేపట్టారు. కార్యా లయ సిబ్బంది నాగార్జునకు సాదర స్వాగతం పలికారు. బాధ్యతలు చేప ట్టిన నాగార్జున మాట్లాడుతూ బాధ్య తాయుతంగా విధి నిర్వహణ చేయ టమే కాకుండా రైతాంగానికి ప్రజ లకు నిత్యం అందుబాటులో ఉంటూ రెవెన్యూ కు సంబంధించిన సమస్య లు పరిష్కారం చేయటానికి నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. సిబ్బంది సహాయ సహకారంతో రికార్డులను, సక్రమంగా నిర్వహిం చడ మే కాకుండా పన్నులు వసూళ్లు కూడా తనదైన ముద్ర వేస్తానని తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి .. జిల్లా కలెక్టర్ బాలాజీ



**మచిలీపట్నం, జర్నలిస్ట్ ఫైల్ :** భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి భూ సమస్యలకు సంబంధించిన అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.భూములకు నష్టపరిహారం చెల్లింపు, ల్యాండ్ అలినేషన్, 22ఏ భూముల తొలగింపు, గన్నవరం ఎయిర్పోర్ట్, మచిలీపట్నం పోర్టు, భారత సాల్ట్, మల్లవల్లి పారిశ్రామిక వాడల భూసేకరణ, సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించిన సమస్యలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ముఖ్యంగా కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివాదాస్పద భూ సమస్యలను పరిష్కరించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. భూములకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో వాస్తవ హక్కుదారులను గుర్తించాలన్నారు. మచిలీపట్నం పోర్టు భూసేకరణకు సంబంధించిన 45 ఎకరాల అసైన్డ్ భూమి కోసం ఎల్ పి షెడ్యూల్డ్ వివరాలతో కూడిన రిప్రెజెంటేషన్ సమర్పించాలని, భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిబంధనలను పాటించాలని కలెక్టర్ పోర్టు అధికారులకు సూచించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఎన్ని లేఔట్లకు భూ పరిహారం చెల్లించారు, ఇంకా చెల్లించాల్సినవి, పరిహారం చెల్లింపునకు ఉన్న సమస్యల వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, భూ రికార్డులు సర్వే ఏడి మనీషా త్రిపాఠి, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, మచిలీపట్నం పోర్టు, గన్నవరం ఎయిర్పోర్ట్ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# తేరాపంత్ యువక్ పరిషత్ మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్



**హైదరాబాద్, జర్నలిస్ట్ ఫైల్:** 11వ యుగప్రధాన్ ఆచార్యశ్రీ మహాశ్రమంజీ జీ ఆశీస్సులతో అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ మార్గదర్శకత్వంలో తేరాపంత్ యువక్ పరిషత్ నెల రోజుల పాటు మెగా రక్తదాన డ్రైవ్ ను నిర్వహించింది. రక్తదానం ప్రాముఖ్యత గురించి, దాని మార్గంలో మానవాళికి సహాయం చేయడం గురించి అవగాహన కల్పించడానికి హైదరాబాద్ లోని 23 బ్లడ్ బ్యాంక్ల సహాయంతో మొత్తం 42 రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తేరాపంత్ యువక్ పరిషత్ ప్రెసిడెంట్ అభినందన్ నహతా స్ఫూర్తితో, ఆయన క్యాబినెట్, పరిషత్ వాలంటీర్లు సాధారణ ప్రజానీకానికి రక్తదానం గురించి అవగాహన కల్పించడానికి కళాశాలలు, పరిశ్రమలు, ఎంఎన్ సీ , హౌసింగ్ సొసైటీలు, మతపరమైన ప్రదేశాలతో సహా వివిధ ప్రదేశాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. మొత్తం నెలలో 350 కంటే ఎక్కువ మంది దాతలు లొకేషన్లలో మొదటిసారిగా దాతలుగా ఉన్నారు మరియు 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న అన్ని వయస్సుల వారు ఈ ఉదాత్తమైన ప్రయత్నానికి ముందుకు వచ్చారు. కార్మికులు, ఐటీ నిపుణులు, విద్యార్థులు లేదా గృహిణులు కావచ్చు వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు గొప్ప ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ రిథమ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ రాహుల్ శ్యాంసుఖ (మాజీ టి వై పి ప్రెసిడెంట్) మరియు ఆశిష్ దాక్లను హైదరాబాద్ కన్వీనర్ మనోజ్ జైన్ (బ్లడ్ బ్యాంక్) మరియు శ్రేనిక్ గోల్చా (ఎంబీడీడీ రిథమ్) చేరారు. ఈ ఉదాత్తమైన రక్తదానాన్ని విజయవంతంగా అమలు చేయడానికి గొప్ప కృషి చేశారు. వైస్ ప్రెసిడెంట్ మనీష్ పటావ్రీ, వినయ్ నహతా, సెక్రటరీ అనిల్ దుగర్, వైస్ సెక్రటరీ జినేంద్ర సేథియా , సౌరభ్ భండారీ, ఆర్గనైజేషన్ మినిస్టర్ జినేందర్ బైద్ వివిధ శిబిరాలను సందర్శించి, ఈ ఉదాత్తమైన పనిలో అద్భుతమైన పని చేస్తున్న వాలంటీర్లు , దాతల మనోధైర్యాన్ని పెంచారు. ఒల్విన్ వైర్స్ , కేబుల్స్ ఏకైక ఈవెంట్ స్పాన్సర్గా వ్యవహరించారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లక్ష్మీవాస్ ఝున్వర్ మొత్తం బృందం చేసిన కృషిని ప్రశంసించారు. ఎన్ టీ టీ డేటా యొక్క ఇజ్రాయెల్ , మనీషా, శిల్పా గుప్తా, యశ్వంత్ మరియు సాయిలతో కూడిన వారి సి ఎస్ ఆర్ బృందంతో పాటు, అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకాంత , సావిత్రి జీ వారి వారి స్థానాల్లో శిబిరాలకు అధ్యక్షత వహించి దాతలను ప్రశంసించారు. మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్, తేరాపంత్ మహిళా మండల్, సికింద్రాబాద్ సభ మరియు టి టి ఎఫ్ మద్దతుతో డీవీ కాలనీ తేరాపంత్ భవన్లో నిర్వహించిన ప్రత్యేక మహిళా శిబిరం పట్ల మహిళలు గొప్ప ఉత్సాహం మరియు భాగస్వామ్యాన్ని ప్రదర్శించారు. కోటి విద్యా మందిర్ స్కూల్ ట్రస్టీ శ్రీ సచిన్ జీ సోనీ రికార్డు స్థాయిలో 108వ సారి రక్తదానం చేసి సమాజంలోని వివిధ వయసులు, రంగాలలోని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అతను నిజంగా మొత్తం సమాజానికి స్ఫూర్తి. తేరాపంత్ కిషోర్ మండల సభ్యులు, ప్రాంజల్ దుగర్, సమ్యక్ కొఠారి, రిషబ్ చిందాలియా, జై పించా, గౌరగ్ ఘోడావత్, గౌరవ్ కొఠారి, ప్రతీక్ కొఠారి తదితరులు ఎంతో ఉత్సాహంతో తమ సేవలను అందించారు. మహిళా మండల సభ్యురాలు శకుంతల బుచ్చా, శ్వేతా సేథియా, సునీతా బోత్రా తమ సేవలందించారు. జైన్ సేవా సంఘ్ ప్రెసిడెంట్ యోగేష్ సింఘి, టీపీఎఫ్ సౌత్ జోన్ ప్రెసిడెంట్ మోహిత్ బైద్, తేరాపంత్ మహిళా మండల్ ప్రెసిడెంట్ కవితా ఆచా మరియు వారి బృందం, తెలిసిన శ్రావక్ నవరతన్ మహ్నొత్, షీల్ కుమార్ జైన్, వినయ్ జంగీడ్ మరియు వినీత్ గిరియా నుండి వివిధ శిబిరాలను సందర్శించి తమ సహాయాన్ని అందించారు. దాతలు. అమిత్ నహటా మరియు రాహుల్ గోల్చా ప్రింటింగ్ సంబంధిత శాఖను నిర్వహించారు. అరిహంత్ గుజ్రానీ మరియు కుశాల్ భన్సాలీ డిజైనింగ్ మరియు ప్రింటింగ్ విభాగానికి తమ సేవలను అందించారు. డేటా మేనేజ్మెంట్ను ప్రకాష్ దుగర్ నిర్వహించారు. రాజేంద్ర బోత్రా, మీనాక్షి సురానా మరియు అరిహంత్ గుజ్రానీ మీడియా విభాగాన్ని నిర్వహించారు. రక్తదాతలందరికీ డోనర్ సర్టిఫికెట్తో సత్కరించారు.




# సాఫ్ట్ వేర్ ఎగుమతుల్లో బెంగళూరును అధిగమిస్తాం..

**● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, జర్నలిస్ట్ ఫైల్ :** సాఫ్ట్ వేర్ ఎగుమతుల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అమెరికా పర్యటన సందర్భంగా తనను శనివారం సచివాల యంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడా రు. గత మార్చి31 వరకు ఐటీ ఎగుమతులు రూ. 2.7 లక్షల కోట్లు ఉండగా జూన్ చివరి నాటికి అది రూ.2.9 లక్షల కోట్లకు పెరిగిందని శ్రీధర్ బాబు వెల్లడించారు. 11.28 శాతం వృద్ధిని నమోదు చేసామని తెలిపారు. ప్రస్తుతం రూ.7 లక్షల కోట్ల సాఫ్ట్ వేర్ ఉత్పత్తుల ఎగుమతితో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉందని వివరించారు. వచ్చే మూడేళ్లలో తాము బెంగళూరును అధిగమించి ముందుకెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. వృద్ధి రేటును 11.28 శాతం నుంచి 25 శాతానికి తీసుకెళ్లే రోడ్ మ్యాప్ సిద్ధమైందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఆవిర్భావంతో దేశంలోనే కాక ప్రపంచంలోనే హైదరాబాద్ ఒక పెద్ద ఏఐ హబ్ గా రూపొందుతుందని అన్నారు. కృత్రిమ మేథ వల్ల లక్షలాది మంది కోడింగ్ ఇంజనీర్లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదాన్ని గుర్తించే మొట్టమొదటిగా ఏఐ సిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోడింగ్ లో నైపుణ్యం ఉన్న 2 లక్షల మంది ఇంజనీర్లను ఏఐ లో నిపుణులుగా తయారు చేస్తామని వెల్లడించారు. కొత్తగా వేలాది మంది ఉపాధి పొందగలుగుతారని చెప్పారు. తాము ప్రారంభించబోయే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తెలంగాణా సాఫ్ట్ వేర్ ఇంజనీర్లను డిజిటల్ క్లాసుల ద్వారా నూతన అవకాశాలను అందిపుచ్చుకునేలా తీర్చిదిద్దుతుందని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి కలిగిన నాయకుడని ప్రస్తుత అమెరికా పర్యటనలో భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తెచ్చేలా ఇండస్ట్రీ దిగ్గజాలతో ఆయన సంప్రదింపుల్లో ఉన్నారని వెల్లడించారు. కృత్రిమ మేథ రంగంలో యావత్తు ప్రపంచం తెలంగాణా వైపు చూసేలా తాము భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించినట్టు శ్రీధర్ బాబు చెప్పారు. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్(బిఎఫ్ ఎస్ ఐ) కన్సార్టియం హైదరాబాద్ లో మొదటి ఏడాది 2 వేల మందికి శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులను చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. ప్రస్తుతం ఫిన్ టెక్ రంగంలో 20 వేల ఉద్యోగ ఖాళీలు ఉన్నా నిపుణులైన మానవ వనరులు లేని పరిస్థితి నెలకొని ఉందని చెప్పారు. బికాం, బిబిఏ లాంటి కోర్సులు చదివిన విద్యార్థులను సెకండియర్, థర్డ్ ఇయర్ లో ఎంపిక చేసి శిక్షణ ద్వారా జాబ్ రెడీ చేస్తామని వివరించారు. దేశంలో ఈ దిశలో మనమే ముందు కార్యాచరణ ప్రారంభించినట్టు శ్రీధర్ బాబు చెప్పారు.

# బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి..ఎమ్మెల్యే బొలిశెట్టి

**బలుసులమ్మ అమ్మవారికి ఆషాడం సారె పెట్టిన ఎమ్మెల్యే బొలిశెట్టి కుటుంబం**





**తాడేపల్లిగూడెం, జర్నలిస్ట్ ఫైల్ :** బలుసులమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, నియోజకవర్గంతో పాటు రాష్ట్ర మొత్తం సుభిక్షంగా ఉండాలని, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. గ్రామదేత బలుసులమ్మ అమ్మవారికి శనివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆషాడం సారె అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో అమ్మవారికి జాతర చేసిన సందర్భంలో తాను మున్సిపల్ ఛైర్మన్ గా ఉండడం అదృష్టమన్నారు. అమ్మవారికివచ్చే సంవత్సరం జాతర చేయాలని నిర్ణయించామన్నారు. పట్టణ ప్రజలు కూడా వచ్చే ఏడాది జాతర చేసేందుకు సమాయత్తం కావాలని పెళ్లిళ్లు వంటి శుభ కార్యక్రమాలకు ప్రణాళిక వేసుకోవాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, సతీమణి అనురాధ, కుమారుడు బొలిశెట్టి రాజేష్ కూటమి నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులనుఅభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగం అంజి, పాతూరు యూత్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల లో జాబ్ మేళా



**తాడేపల్లిగూడెం, జర్నలిస్ట్ ఫైల్ :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం శ్రీ వాసవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల లో మెగా జాబ్ మేళా నిర్వహించారు ఈ జాబ్ మేళా ను హెచ్ సి యల్ టెక్నాలజీస్ కంపెనీ నిర్వహించింది ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు ప్రామాణికంగా తీసుకొని ఉద్యోగల ప్రక్రియ కొనసాగింది జిల్లా వ్యాప్తంగా 500 మంది విద్యార్థులు ఈ జాబ్ మేళా లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ జరిగిన శ్రీ వాసవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మద్దాల రామకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల కళాశాలల నుండి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి విద్యార్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యారన్నారు వారందరికీ ముందుగా ప్రిన్సిపల్ శుభాకాంక్షలు తెలియజేశారు ఇంటర్ విద్యతో చిన్న వయసులో ఉద్యోగం సంపాదించడం వారి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ తమ కాలేజీలో జరగడం సంతోషంగా ఉందన్నారు ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా కలెక్టర్ నాగరాణి కి ఇంటర్మీడియట్ బోర్డు వారికి తమ మేనేజ్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు గతంలో కూడా అనేక ఎం ఎస్ సి కంపెనీలు తమ కాలేజీలో ప్రాంగణ నియమకాలు చేపట్టి ఎంతోమందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు వాసవి కళాశాల చైర్మన్ ఎన్ వి రమణ రావు మాట్లాడుతూ ఇంటర్ మరియు డిగ్రీ విద్య మా కళాశాలలో పూర్తి చేసిన విద్యార్థులందరికీ ఉద్యోగాలు కల్పించటం ధ్యేయంగా ఇలాంటి ప్లేస్మెంట్ డ్రైవ్ లను సంవత్సరం పొడవునా క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహించటానికి మేము సిద్ధం గా వున్నామని ప్రతి సంవత్సరం మా విద్యార్థులు అనేక మంది ఉద్యోగాలు సాధించి మాకాలేజ్ కి మాకు వారి తల్లితండ్రులకు ఎంతో సంతోషాన్ని గౌరవానిచ్చారని తెలియచేస్తూ, ఉద్యోగాలు సాదించన వారికి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా హెచ్ సి ఎల్ క్లస్టర్ లీడ్ ఇంచార్జ్ సాయికిరణ్ మాట్లాడుతూ ఈ జాబ్ మేళా లో ఎంపికైన విద్యార్థులు ఉద్యోగం తో పాటు వారికి హెచ్ సి ఎల్ కంపెనీ సొంత ఖర్చులతో డిగ్రీ చదివే అవకాశం కూడా కల్పిస్తుందని తెలిపారు

# ట్రిబుల్ ఐటీ కు ఎంపికైన విద్యార్థిని మేఘనను అభినందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి ,టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం, జర్నలిస్ట్ ఫైల్ :** కృషి పట్టుదల ఏకాగ్రత ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని, అందుకు నిదర్శనంగా వాణి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఉప్పు మేఘనా రమ్యశ్రీ నిలుస్తుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు తాడేపల్లిగూడెం సుబ్బారావు పేట వాణి పబ్లిక్ స్కూల్ కు చెందిన ఉప్పు మేఘనా రమ్యశ్రీ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 591 అత్యధిక మార్కులతో నిలిచి ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటి కు కూడా ఎంపికై తాడేపల్లిగూడెం పట్టణానికి మంచి పేరు తీసుకొచ్చిన సందర్భంగా వాణి పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన అభినందన సభకు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు , ట్రిపుల్ ఐటి కు ఎంపికైన మేఘనాకు అవసరమైన సహాయ సహకారాలను, ఆర్థికపరంగా తాను వ్యక్తిగతంగాను సహాయం అందిస్తానని సభాముఖంగా మేఘనాకు హామీ ఇచ్చారు మరో ముఖ్య అతిథిగా హాజరైన తాడేపల్లిగూడెం తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ వాణి విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని పదవ తరగతిలో 591 అత్యధిక మార్కులతో నిలవడమే కాక ట్రిపుల్ ఐటి కు కూడా ఎంపిక కావడం వాణి పబ్లిక్ స్కూల్ చక్కటి శిక్షణకు సామర్థ్యానికి నిదర్శనమని, ఈ సందర్భంగా ట్రిబుల్ ఐటీ విద్యార్థినికి మేఘనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారి తల్లిదండ్రులకు సహాయం అందిస్తారని తెలియజేశారు ఈ సందర్భంగా మేఘన రమ్యశ్రీ కి ట్రిబుల్ ఐటీ అడ్మిషన్ ఐడెంటి కార్డును వేసి , పుష్పగుచ్చాన్ని అందించి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ , వలవల బాబ్జి లు అభినందించారు. ట్రిబుల్ ఐటీ కి ఇంతకైనా విద్యార్థి మేఘన రమ్యశ్రీ మాట్లాడుతూ ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు చదివారని ఇక్కడ ఉపాధ్యాయులు సిబ్బంది అన్ని విధాల ఉన్నతికి చక్కని సూచనలు సలహాలు ఇచ్చారని అందువల్లనే తనం ఈ విజయాన్ని అందుకున్నారని ఈ విజయంలో సహకరించిన ఉపాధ్యాయుల ఉపాధ్యాయులకు తనకి సహాయ సహకారాలు అందిస్తానన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గారికి వలవల బాబ్జి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది, వాణి పబ్లిక్ స్కూల్ అధినేత వాణి కృష్ణ మనమరాలు జష్ణ అన్న ప్రసన్న సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ వలవల బాబ్జి గార్లు హాజరై ఆశీస్సులు అందజేశారు కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గురూజు సూరిబాబు, మాజీ కౌన్సిలర్ కాకర్ల సుభద్ర పాక ఆకాశపు స్వామి పరిమి రవికుమార్ పాలూరు వెంకటేశ్వరరావు అయిపోయిన వెంకటరామయ్య వాణి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీమతి వాణి కృష్ణ వాణీ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మరియు కాసర్ల నరోత్తం రెడ్డి, జేఎస్ఎస్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మరియు వలవల బాబ్జి గార్లను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చులు అందించి వాణీ స్కూల్ యాజమాన్యం సత్కరించింది

# స్ఫూర్తి ప్రదాత

# ఆంధ్ర అంబేద్కర్ ఇంజనీర్ సునీల్ కుమార్



( 'జర్నలిస్ట్ ఫైల్' ప్రత్యేక కథనం ) : "నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు... అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు " అని ఎప్పుడో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటనే.. నేడు తన జీవిత పరమార్ధం గా జీవిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఓ ప్రభుత్వ అధికారి. మూర్తీభవించిన మానవత్వానికి నిలువెత్తు రూపంలా... ఎందరో ఆపన్నులకు అండగా నిలుస్తూ, ముఖ్యంగా దళిత , గిరిజన వర్గాలకు చెందిన బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆ అధికారి పేరే ఎం. సునీల్ కుమార్. విద్యుత్ శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా హోదాలో ఉన్న సునీల్ కుమార్ ... ప్రస్తుతం ' ఏపీ ఎంఎస్ ఐడీసీ' లో డిప్యూటేషన్ పై ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

దళిత వర్గానికి చెందిన సునీల్ కుమార్...కర్నూలు జిల్లా కోడుమూరు గ్రామంలోని పులలకుర్తి గ్రామానికి చెందిన వారు. అంబేద్కర్ భావజాలాన్ని బలంగా నమ్మి, ఆచరించే కుటుంబంగా వారికి పేరుంది. 'జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి' అనే సిద్ధాంతాన్ని ఆచరించే కుటుంబం. ఆ కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే. ఆయన తండ్రి రంగస్వామి జిల్లా పరిషత్ లో సూపరింటెండెంట్ గా పదవీ విరమణ చేశారు. ఆయన తల్లి సుభాషిణి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. కర్నూలు నగర కార్పొరేటర్ గా సేవలు అందించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభావం బలంగా వున్న 2004 సంవత్సరంలోనే... ఆమె కాంగ్రెస్ ను ఎదిరించి తెలుగుదేశం అభ్యర్థిగా నగరపాలక సంస్థ ఎన్నికల్లో నిలిచి కార్పొరేటర్ గా ఘన విజయం సాధించారు. సోదరుడు వ్యవసాయాధికారిగా సేవలందిస్తున్నారు.

**ఉద్యోగ ప్రస్థానం :**

ఇంజనీరింగ్ పట్టభద్రుడైన సునీల్ కుమార్... 2000 సం.లో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగానికి ఏపీ జెన్ కో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులై, 2001 సం.లో అసిస్టెంట్ ఇంజనీరుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాక్ కేంద్రంలో మొదటి పోస్టింగ్ పొందారు, ఆ తర్వాత జూరాల పవర్ ప్రాజెక్ట్ . లోయర్ జూరాల ప్రాజెక్టుల నందు విధులు నిర్వహించారు. జూరాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేసే సమయంలో ఆయన పనితీరుకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు దక్కింది. 36 నెలలో నిర్మించాల్సిన 220 కేవీఎస్ జూరాల సబ్ స్టేషన్ నిర్మాణాన్ని 33 నెలల్లోనే పూర్తి చేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందడం అప్పట్లో పెద్ద విశేషం. రాష్ట్ర విభజనాంతరం 2020లో విజయవాడ లోని వీటీపీఎస్ లో పోస్టింగ్ పొందారు. 2022 నుంచి డిప్యూటేషన్ పై 'ఏపీ ఎంఎస్ ఐడీసీ' కేంద్ర కార్యాలయంలో ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ అధికారి గా విధులు నిర్వహిస్తున్నారు.

**బెదిరింపులకు సైతం వెరవక ... దళిత వర్గ అభ్యున్నతికి...**

దళిత, గిరిజన వర్గ అభ్యున్నతికి నిరంతరం పరితపించే సునీల్ కుమార్ ... కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు నిక్కచ్చిగా అమలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. నామినేషన్ పనుల కేటాయింపుల్లో ఎస్సీ లకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం పనులు కేటాయించాలనే నిబంధన ఉంది. అయితే బలం ఉన్నవాడిదే రాజ్యం అన్న చందంగా... నిబంధలకు పక్కకు తోసి పలుకుబడి , రాజకీయ సిఫార్సులు ఉన్న వారికి నామినేషన్ పనుల కేటాయింపు జరిగేది . అయితే సునీల్ కుమార్ జూరాల సూపరింటెండెంట్ ఇంజనీరు కార్యాలయంలో డీఈఈ గా బాధ్యతలు నిర్వరించే సమయంలో నామినేషన్ మీద పనుల కేటయింపుల్లో ఎస్సీ లకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం నిబంధనను నిక్కచ్చిగా అమలు చేశారు. దీంతో పలు రాజకీయ నాయకుల నుంచి బెదిరింపులు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయలేదు.

**బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో...**

మార్చి 18 , 1956 లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఉద్యోగులతో ఆగ్రాలో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో... ఈ రోజు రిజర్వేషన్లతో మీరందరూ ఉద్యోగం సాధించుకున్నారు. మీరు కూడా దళిత, గిరిజన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలి. సమాజ అభివృద్ధికి పాటుపడాలి అని అంబేద్కర్ చేసిన వ్యాఖ్యల నుంచి స్ఫూర్తి పొందిన సునీల్ కుమార్ ... 2016 సం.లో 20 మంది సభ్యులతో ' ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ' ను ప్రారంభించారు. పదోన్నతులు కోసమో, పైరవీల కోసమో ఉద్యోగ సంఘాల నాయకులుగా చెలామణి అవుతున్న ఈ రోజుల్లో... అటువంటి స్వార్ధ కార్యక్రమాలకు భిన్నంగా.. దళిత, గిరిజన వర్గాలకు ఉన్నత విద్య, ఉపాధి కల్పనే ప్రధాన అజెండగా ' ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' సుమారు దశాబ్ద కాలంగా కొనసాగుతుండడం విశేషం . ఈ సంఘం ప్రధాన ఉద్దేశం దళిత, గిరిజన వర్గాల అభివృద్ధికి చేపడుతున్న పలు కార్యక్రమాల్లో ఆ వర్గాలకు చెందిన గజిటెడ్ అధికారులను భాగస్వాములను చేయడమే.

**'ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు :**

2016 సం.లో డాక్టర్ వై. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులుగా ( ఈయన కర్నూలు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిగా ఈ జూలై 31 న పదవి విరమణ చేశారు. ), సునీల్ కుమార్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కేవలం 20 మంది సభ్యులతో స్థాపించిన ఈ 'ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' లో నేడు 3000 మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఘం ద్వారా బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి భారీ ఎత్తున ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. దళిత, గిరిజన వర్గాల సమాజ హితం కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ సేవే పరమార్థం గా నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘం దేశం మొత్తం ఇది ఒక్కటే అని ఘంటాపథంగా చెప్పొచ్చు.

2016 లో కర్నూలులో నాలుగు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవడం మొదలైన ఈ సంఘం సేవా కార్యక్రమాలు నేడు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎందరో దళిత, గిరిజన నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు... ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ వంటి వివిధ ఉన్నత విద్యారంగాలతో పాటుగా విదేశీ విద్య, వైద్య విద్య ను సైతం ఉచితంగా అభ్యసించేందుకు ఎందరికో సాయం చేస్తున్నారు.

కర్నూలులోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని రూ. 20లక్షల వ్యయంతో డిజిటలైజేషన్, మరుగుదొడ్ల నిర్మాణం చేశారు. ప్రతిభ కలిగి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక స్తోమత లేని 30 మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు... వారి ఉన్నత విద్యా అభ్యాసనం అయ్యే పూర్తి ఖర్చులను భరిస్తున్నారు. ఈ 30 మందిలో ఐఐటీ, ఇంజనీరింగ్, మెడిసిన్ , అగ్రికల్చర్, విదేశీ విద్య అభ్యసిస్తున్నారు . వీరి ఉన్నత చదువులకు అయ్యే సమస్త ఖర్చులను సునీల్ కుమార్ ఆధ్వర్యంలోని 'ఏపీ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల వెల్ఫేర్ అసోసియేషన్' భరిస్తోంది.

ఈ అసోసియేషన్ అందిస్తున్న పూర్తి ఆర్థిక సహకారంతోనే నిఖిత అనే యువతి ఖజకిస్తాన్ నందు ఎంబీబీఎస్ చేస్తున్నారు. నవ్య వాణి అనే మరో యువతి బిజినెస్ మేనేజ్మెంట్ పూర్తి చేసుకుని ప్రస్తుతం అమెరికాలోని మిస్సోరి యూనివర్శిటీలో ఎం.ఎస్ చేస్తున్నారు. సూర్య ప్రకాష్ అనే యువకుడు కర్నూలులో ఎంబీబీఎస్ చదువుతున్నారు. గుణ వర్ధన్ అనే యువకుడు ప్రతిష్ఠాత్మక ఎన్. ఆర్. ఐ మెడికల్ కాలేజీ నందు ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పీజీకు సన్నద్ధం అవుతున్నారు.

అంతేకాకుండా రాహుల్, వరలక్ష్మి అనే యువతి యువకులు ఐఐటీ చెన్నై నందు , కోయంబత్తూరు అగ్రికల్చరల్ యూనివర్శిటీ నందు కే. సన్నీ అనే యువకుడు ఎంఎస్సీ అగ్రికల్చరల్ చేస్తున్నారు. వీరే కాకుండా సుమారు మరో 25 మంది యువతీ యువకులు ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ వంటి వివిధ కోర్సులను చేస్తున్నారు. విశేషమేమిటంటే ... ఎస్సీ, ఎస్టీ గజిటేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కేవలం ఫీజులు చెల్లించి చేతులు దులుపుకోవడం లేదు. సాయం పొందే యువతి, యువకుల బాగోగులను చూసేందుకు కోర్ టీంలను ఏర్పాటు చేశారు. ఈ ఒక్కొక్క కోర్ టీంల నందు 6 గురు సభ్యులు ఉంటారు . ఈ సభ్యులు... ప్రతి ఒక్క యువతి, యువకుల బాగోగులు చూసుకోవడంతో పాటు , వారి డే టు డే యాక్టివిటీస్ సైతం సొంత తల్లిదండ్రుల వల్లే పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా నెలకోసారి ఆ యువతి, యువకుల చదివే కాలేజీల ఫ్యాకల్టీలతో భేటీ అవుతూ సమీక్షించడం పెద్ద విశేషం.

ప్రస్తుతం ఏపీ ఎస్సీ, ఎస్టీ గజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా 30 మంది విద్యార్థిని, విధ్యార్థులకు సాయం అందిస్తుండగా... 2026 నాటికు 100 మంది విద్యార్థిని, విధ్యార్ధులకు సాయం అందించాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.




ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక తయారైన కర్నూలులోని ఓ ప్రభుత్వ పాఠశాల







విద్యార్థులకు ఆర్థికసాయం అందిస్తున్న ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు



దత్తత తీసుకున్న ప్రభుత్వ పాఠశాలల పునర్నిమాణం పనులను పర్యవేక్షిస్తున్న సునీల్ కుమార్ బృందం

## చంద్రబాబు చొరవతోనే ఎస్సీ వర్గీకరణ సాకారం



**● టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నరసింహుడు**

**ఆళ్లగడ్డ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని అత్యున్నత న్యాయస్థానం తీర్పును తాము స్వాగతిస్తున్నామని గతంలో నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చొరవతోనే నేడు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ కార్యరూపం దాల్చిందని టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహుడు అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో టీడీపీ ఎస్టీ సెల్ కార్యాలయంలో టిడిపి ఎస్టి సెల్ విభాగం నాయకులు కంద్రి శ్రీరాములు, కంద్రె శివకృష్ణ, నాసారి కాశయ్య, బనేటి సతీష్, కంద్రే జయరాముడు, సుజాత, పెనుబడే రమణమ్మ, కంద్రే ఈశ్వరమ్మ, పోలూరు గురప్ప, పెనుబడి సుబ్బరాయుడు, నాసారి లావణ్యలు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కోలేగుండ్ల నరసింహుడు మాట్లాడుతూ ఉద్యోగాలు విద్యాసంస్థల ప్రవేశాల కోసం రిజర్వేషన్ కోటాను వర్గీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించడంపై సుప్రీంకోర్టు ధర్మాసనానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు ఎస్టీ ఎస్సీలలో మరింత వెనుకబడిన కులాలకు ప్రత్యేక హోదా కల్పించడానికి వీలుగా వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయం అన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవ తోనే కోర్టులో సానుకూల తీర్పు వచ్చినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వారికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు ఎస్సీ ఎస్టీ వర్గీకరణను సమర్థిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్రస్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి ముందుకెళ్తున్న తరుణంలో కోర్టు తీర్పు రావడం శుభపరి నామం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్టీ విభాగం నాయకులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం..

**కడప జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) :** తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) ముద్రించిన ఓ విద్యార్థి, యువత డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటు పడదాం అనే పోస్టర్ ను శనివారం కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఆవిష్కరణ చేశారు . డగ్స్ రహిత సమాజాన్ని నిర్మించుకోవడంలో విద్యార్థి, యువత భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ చైతన్యం చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మాధవి కొనియాడారు...

పోస్టర్ ఆవిష్కరణలో టిఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్, ఉపాధ్యక్షుడు ఏటూరి లోకేష్, చేతన్ కుమార్ రెడ్డి, రాజేష్, శివ, ఫరీద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కబ్జాదారుల చేతుల్లోని లక్ష ఎకరాల భూమిని పేదలకు పంచాలి

**● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్**



**కడప జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) :** కడప జిల్లా వ్యాప్తంగా పేదలకు ప్రభుత్వానికి చెందిన లక్ష ఎకరాల భూమిని రాజకీయ పలుకుబడి కలిగిన వివిధ ప్రాంతాలకు చెందిన బడా నాయకులు ఆక్రమించుకుని ఉన్నారని తక్షణమే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కడప నగరంలోని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా

గత వైసీపీ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయని వాటన్నింటినీ అధికారంలోకి రాగానే స్వాధీనం చేసుకుంటామని తెలుగుదేశం నాయకులు ప్రకటించారు అందులో భాగంగానే 4.5.తేదీలలో కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారని దీని తర్వాత ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని వారు డిమాండ్ చేశారు.

కోనేరు రంగారావు భూకమిటి సిఫార్సులు చేసినట్లు రాష్ట్రంలో 30 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచటానికి అనుకూలంగా ఉందని రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో ఒక్క ఏకరా కూడా పేదలకు పంచలేదని... గత తెలుగుదేశం ప్రభుత్వం కానీ వైసీపీ ప్రభుత్వం కానీ రాష్ట్రంలో పేదలకు ఒక్క ఎకరా భూమి పంచలేదని వారు విమర్శించారు, పేదలకు అనుకూలమైన అసైన్డ్ మెంట్ 9/77 చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసి పెద్దలకు అనుకూలంగా మార్చిందని తక్షణమే వైసీపీ సవరించిన చట్టాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి తన చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.గత 6,7 సంవత్సరాలు గ జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 25 మండలాల్లో భు సమస్యలపై పనిచేస్తుందని వేల ఎకరాల భూమిని భూపోరాటం ద్వార పేదలకు స్వాధీనం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం భూ ఆక్రమణ దారుల చేతుల్లోని భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా భూ ఉద్యమాలకు పోవాల్సి వుంటుందని వారు హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. శివకుమార్, వి. అన్వేష్, ఉపాధ్యక్షులు జి. చంద్ర శేకర్ ,వెంకటేష్, వీరయ్య, నరసయ్య, గురయ్య, పోలయ్య, సురేష్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే వైసీపీ శ్రేణులపై దాడులు..



ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థానంలో ముఠాల పాలన కనిపిస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ రెండు నెలల కాలంలోనే ఏపీ అంటేనే రాజకీయ హింసకు మారుపేరుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితిలో ఏ మాత్రం మార్పు రావడం లేదని అన్నారు. ఈ మేరకు టీడీపీ కూటమి ప్రభుత్వంపై జగన్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించారు.


( పొలిటికల్ డెస్క్, జర్నలిస్ట్ ఫైల్ ) : రాష్ట్ర ప్రభుత్వంలో పెద్దల ప్రోత్సాహంతో జరిగే ఘటనలు, అధికారంలో తమపార్టీ ఉందనే ధీమాతో చేస్తున్న దాడులు, రాజకీయ ప్రేరేపిత దుశ్చర్యలు రాష్ట్రంలో ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయని జగన్ అన్నారు. నంద్యాల జిల్లాలో నిన్న రాత్రి జరిగిన హత్య, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన దాడి ఘటనలు వీటికి నిదర్శనాలే అని పేర్కొన్నారు. ప్రజలకిచ్చిన హామీలను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోలేకపోవడంతో ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరూ ప్రశ్నించకూడదని, రోడ్లపైకి రాకూడదని ప్రజలను, వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ దారుణాల బాధితులకు అండగా ఉంటూ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ట్వీట్‌కు చ%ఖుజమూరాఖీతీశిమెణూ% హ్యాష్‌ట్యాగ్‌ను జోడించారు.

నంద్యాల జిల్లాలో శనివారం రాత్రి వైసీపీ నాయకుడిని దారుణంగా హత్య చేశారు. మహానంది మండల పరిధిలోని సీతారామపురంలో వైసీపీ నేత సుబ్బరాయుడిని కొంతమంది దుండగులు రాళ్లతో అత్యంత కిరాతకంగా కొట్టి చంపేశారు. దాదాపు 40 మంది దుండగులు దాడి చేసి హతమార్చినట్లుగా తెలుస్తోంది. గ్రామానికి చెందిన టీడీపీ నాయకులే తన భర్తను చంపేశారని సుబ్బరాయుడు భార్య ఆరోపిస్తుంది. ఈ క్రమంలోనే ఈ ఘటనపై వైఎస్ జగన్ సీరియస్‌గా స్పందించారు.

## అర్హులైన కూలీలకు జాబ్ కార్డులు మంజూరు చేయాలి

**● గత వైసీపీ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో అర్హులు అయినా కూడా జాబ్ కార్డులు మంజురు చేయకపోవడం విడ్డురం**

**● అర్హులైన ఉపాధి కూలీలను చేర్చాలని ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీలను కలిసిన సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి, తెలుగు యువత**



**అన్నమయ్య జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) :** లక్కిరెడ్డిపల్లి మండలం కేంద్రంలో గ్యాస్ గౌడన్ ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ కాలనీలో ప్రజలు ఉపాధి హామీ పథకంలో గత వైయస్సార్ ప్రభుత్వం నాయకులు అధికారులు నిర్లక్ష్యం కారణంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జాబ్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం కారణంగా వ్యవహరించారని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అంకన్న,తెలుగు యువత మండల అధ్యక్షుడు కె.పకీరయ్య, ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె మండలం ఎంపీడీవో వెంకటరమణారెడ్డి,పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డిలకు ప్రజలతో కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా బాధ్యుడు ఎం.అంకన్న, తెలుగు యువత లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షుడు కె.పకీరయ్యలు మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో గ్యాస్ గౌడన్ ఎదురుగా ఉన్న వైయస్సార్ కాలనీలో ప్రజలు గత వైసిపి ప్రభుత్వంలో ఉపాధి సిబ్బంది అధికారులు నిర్లక్ష్యం కారణంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జాబ్ కార్డులు లేకుండా చేశారని,ఉపాధి హామీలో పనిచేస్తున్నటువంటి ఏపీఓ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు కలిసి కువైట్ ఇతర దేశాలలో ఉన్న వారిని జాబ్ కార్డులు తయారుచేసి బోగస్ జాబ్ కార్డులు ప్రతి రోజు నేటి వరకు అటెండెన్స్ కూడా వేస్తున్నారన్నారు. ఇలా కేవలం మండలంలో కేంద్రంలోనే కాక ఇతరుల గ్రామాలలో కూడా అనర్హులు చాలామంది జాబ్ కార్డులో చేర్చారని వారు మండిపడ్డారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులని ఉపాధి హామీలో జాబ్ కార్డులో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నప్ప,నందిని ,విష్ణు,సునీత,గంగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467